నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం | 28 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

సీసీ కెమెరాల ఏర్పాటుపై దృష్టి సారించాలి

-ఏసీపీ సురేందర్ రెడ్డి సూచన



నవతెలంగాణ-బెజ్జంకి

ఎన్నికల వాతావరణం దృష్ట్యా మండలంలోని ఆయా గ్రామాల్లో విరివిగా సీసీ కెమెరాల ఏర్పాటు చేసేలా దృష్టి సారించాలని ఏసీపీ సురేందర్ రెడ్డి ఎస్ఐ నరేందర్‌రెడ్డికి సూచించారు. సీఐ చేరాలుతో కలిసి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను బుధవారం ఏసీపీ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి మొక్కలు నాటారు. అనంతరం రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేల ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఎస్సైకి రెడ్డికి సూచించారు.

కమ్ముకున్న పొగ మంచు



నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం పొగమంచు కమ్ముకుంది. ఉదయం 7:30 గంటల వరకు కూడా సూర్యుడు కనిపించకుండా పోయాడు. గత రెండు నెలలుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లిన పరిస్థితి ఉండేది. కానీ బుధవారం వేకువజాము నుండే వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు కనిపించాయి. ఆయా గ్రామాల్లోని వీధులలో రోడ్లన్నీ పొగ మంచుతో కమ్ముకపోవడంతో ఏమి కనిపించని పరిస్థితి నెలకొంది. దీంతో పొలాలకు వెళ్లే రైతులు, వ్యాయమాలకు వెళ్లే యువకులు లైట్లు వేసుకొని వెళ్లాల్సి వచ్చింది.

మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు



నవతెలంగాణ-సిద్దిపేట

మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లింలకు మంత్రి హరీశ్‌రావు 'ఈద్ మిలాద్ ఉన్ నబీ' శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్త జీవితం మానవాళికి ప్రేమ, సోదరభావం, ధర్మంపై స్ఫూర్తి కలిగిస్తోందన్నారు. తోటివారికి విశ్వాసం, నమ్మకం, సంరక్షణ, కరుణతో సేవ చేసినప్పుడే ప్రవక్త లక్ష్యం నెరవేరుతసందన్నారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరిలో శాంతి, సౌహార్దాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడుస్తూ ఆయన బోధనలను సార్థకం చేయాలని ఆయన సూచించారు.



రాష్ట్ర చైర్మెన్‌లను కలిసిన దళిత సంఘాల నాయకులు

నవతెలంగాణ-జోగిపేట

తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య, తెలంగాణ షెడ్యూల్డ్ కులాల డెవలపమెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మెన్ నరోత్తంలను డిక్కీ సౌత్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ చంటి రాహుల్ కిరణ్ ఆధ్వర్యంలో బుధవారంఅందోల్ నియోజకవర్గం దళిత సంఘాల నాయకులు మొగులయ్య, రాజు, నర్సింలు, గోపాల్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



కందిలో సీసీరోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-కంది

మండల కేంద్రంలోని జాంజాం దాబా వెనుకాల ఉన్న న్యూ మంజీరా, శివ సాయి కాలనీలో సీసీరోడ్డు పనులను సర్పంచ్ విమల వీరేశం బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గౌరవ మంత్రి హరీశ్‌రావు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సంస్థ చైర్మెన్ చింతా ప్రభాకర్ ఆదేశాల మేరకు రూ.65 లక్షలతో సీసీరోడ్లు మంజూరయ్యా యన్నారు. వారి సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నా యన్నారు. అభివృద్ధి పనులకు కాలనీలో ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యూ మంజీరా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు అతిమేల మాణిక్, వెంకట్, నర్సింలు, శేఖర్, సంతోష్, భాస్కర్, శివసాయి కాలనీ నాయకులు బస్వరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలానికి ఎమ్మెల్యే రాక..

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కార్యక్రమాలకు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేడు(గురువారం) మండలానికి రానున్నట్టు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నాయికోటి రాజేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన వెంట జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్‌లు పాల్గొంటారన్నారు. కాబట్టి ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

సికింద్రాబాద్ ఎన్‌సీసీ క్యాంపులో సెయింట్ మేరీస్ విద్యార్థులు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఈనెల 23 నుంచి అక్టోబర్ ఒకటో తారీకు వరకు సికింద్రాబాద్‌లో సెయింట్ మేరీస్ విద్యార్థులు ఎన్‌సీసీ శిక్షణ పొందుతున్నారని పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్ ప్రజ్ఞాపూర్ ఎన్సిసి విద్యార్థులు 2(టి) బిఎన్ బెటాలియన్ ఎన్‌సిసి క్యాంపులో చురుగ్గా పాల్గొన్నారన్నారు. ఎన్‌సీసీ విద్యార్థులు నిర్వహించాల్సిన బాధ్యత గురించి.. ఆయుధాల నిర్వహణ వినియోగం పై ఆర్మీ ఆఫీసర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎన్‌సీసీ ఇన్చార్జ్ వెంకటేశం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పోషకాలతో సంపూర్ణ ఆరోగ్యం



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

పోషకాలతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు అని ఐసిడిఎస్ సీడీపీఓ ఛాయాదేవి అన్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని ఇర్కోడు అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిరుధాన్యాలతో వంటలు చేసి అందులో ఉండే పోషకాలు గర్భిణీ, బాలింతలకు, తల్లులకు, మంచి ఆహారం అందుతుందన్నారు. వాటితోపాటు ప్రతిరోజు ఆకు కూరలు, పండ్లు, పాలు బెల్లం నువ్వులు, రాగులు, సజ్జలు, కొర్రలు, సాములు, అరికలు, జొన్నలు మన ఆహారంలో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేత సూపర్వైజర్ వసంత, అంగన్వాడీ టీచర్స్ కనక లక్ష్మి, ఆశ వర్కర్లు, గర్భవతులు బాలింతలు తల్లులు మహిళలు పాల్గొన్నారు



ప్లాస్టిక్ వాడకాన్ని నివారించేందుకే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం

నవతెలంగాణ-న్యాల్‌కల్

ప్లాస్టిక్ వాడకాన్ని నివారించేందుకే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం చేపట్టినట్టు హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ అశోక్ అన్నారు. మండలంలోని ములకలపాడు గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం చైర్మెన్ అశోక్ ఆధ్వర్యంలో హద్నూర్ ప్రభుత్వ కళవాల విద్యార్థులకు ప్లాస్టిక్ నివారణ, దానితో వచ్చే వ్యాధులు గురించి బుధవారం అవగాహన కల్పించారు. భూమిలోని సారవంతమైన ప్లాస్టిక్ తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందన్నారు. కాబట్టి విద్యార్థులు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. ఈ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులు విధుల్లో తిరిగి ప్లాస్టిక్‌ను తొలగించారు. ప్రజల కు క్లాత్ బ్యాగ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ అర్జున్, కాలేజ్ అధ్యాపకులు యాదగిరి, వాలం టీర్లు వీరభద్రారెడ్డి, జావిద్, ప్రతాప్‌రెడ్డి, ఆకాష్, మహేష్‌రెడ్డి, సంతోష్, విద్యార్థులు పాల్గొన్నారు.

మదన్‌రెడ్డి చూపు ఎటు..!



- బీఆర్ఎస్ అభ్యర్థిగా సునీతారెడ్డి ఖరారు
- పోటీపై అనుచరులతో మదన్‌రెడ్డి సమాలోచనలు
- కాంగ్రెస్ వైపు వెళ్దామని అనుచరుల వత్తిడి
- అధిష్టానం మాట వినాలంటున్న మదన్‌రెడ్డి
- మదన్‌రెడ్డికి ఫోన్ చేసిన మైనంపల్లి హనుమంతరావు
- గతంలో ఇద్దరూ టీడీపీలో కలిసి పనిచేసిన స్నేహం
- సహనం పాటిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రెండు పర్యాయాలు బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన చిలుముల మదన్‌రెడ్డికి మూడో సారి టికెట్ లభించ లేదు. నర్సాపూర్ టికెట్‌ను మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాకి టీ సునీతాలక్ష్మారెడ్డికి ఖరారైంది. దీంతో మదన్‌రెడ్డి అను చరుల్లో తీవ్ర వ్యతిరేకత, అసహనం వ్యక్తమవుతోంది. 'మా నాయకుడికే టికెట్ ఇవ్వాలంటూ' సెల్ టవర్ ఎక్కి ఆత్మహ త్యాయత్నానికి ప్రయత్నించారు. సునీతాలక్ష్మారెడ్డి వర్సెస్ మదన్‌రెడ్డి మధ్య సుదీర్ఘ కాలంగా రాజకీయ వైరముంది. బీఆర్ఎస్‌లోనే ఉండి సునీతారెడ్డికి సహకరిస్తారా..? మరేదైన పార్టీ వైపు వెళ్తారా..? అనే చర్చ నర్సా పూర్ పొలిటికల్ సర్కిల్‌లో జోరుగా సాగుతోంది. ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతారావు మదన్‌రెడ్డికి పోన్ చేసి మాట్లాడడంతో కాంగ్రెస్ వైపు ఆలోచించే అవకాశముం దంటున్నారు. మదన్‌రెడ్డి మాత్రం అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలని అనుచరుల వద్ద వాపోతున్నట్లు చెబుతున్నారు.

సునితారెడ్డికే టికెట్



నర్సాపూర్ బీఆర్ఎస్ టికెట్ వాకిటి సునీతాలక్ష్మారెడ్డికే ఖరారైంది. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేసిన సునీతా రెడ్డి గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ప్రస్తుత బీఆర్ఎస్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చేతి లో ఓడిపోయారు. ఎన్నికల తర్వాత ఆమె బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ మంత్రి అయిన సునీతా రెడ్డిని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌ప ర్సన్‌గా నియమించారు. అప్పటి నుంచి ఆమె పార్టీలో విధేయతగా పనిచేస్తున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి వయో భారం అయినందున సునీతారెడ్డికి టికెట్ ఇచ్చినట్లు బీఆర్ఎస్ అధిష్టానం చెబుతోంది. మదన్‌రెడ్డి మాత్రం ఇన్నాళ్లుగా తనకే టికెట్ ఇస్తారంటూ అనుచరులకు నచ్చచెబుతు వచ్చారు. తీరా టికెట్ రాకపోయే సరికి మదన్‌రెడ్డి అనుచరుల్లో తీవ్ర అసంతృప్తి, అసహనం వ్యక్తమవుతోంది. సునీతారెడ్డికి టికెట్ ఖరారు అయిన నేపథ్యంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి బీఆర్ఎస్‌లోనే ఉండి పార్టీ గెలుపు కోసం సహకరిస్తారా..? లేక అనుచరుల వత్తిళ్ల మేరకు వచ్చే ఎన్నికల్లో పోటీకి సై అంటారా..? వేచి చూడాలి.

కాంగ్రెస్ వైపు మదన్‌రెడ్డి అంటూ ప్రచారం

బీఆర్ఎస్ టికెట్ తనకు కాకుండా తన రాజకీయ ప్రత్యర్థి అయిన సునీతారెడ్డికి ఇవ్వడంతో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కాంగ్రెస్ వైపు మొగ్గు చూపే అవకాశముందనే ప్రచారం సాగుతోంది. సునీతారెడ్డికి టికెట్ కన్‌ఫం చేస్తూ అధిష్టానం సమాచారం ఇచ్చింది. దీంతో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అనుచరుల్లో అలజడి తీవ్రమైంది. 2014, 2018 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచిన మదన్‌రెడ్డి నియోజకవర్గమంతటా బలమైన అనుచరులు, క్యాడర్, అభిమానులను కల్గి ఉన్నారు. కౌడిపల్లికి చెందిన ఆయన సుదీర్ఘ కాలంగా రాజకీయాల్లో ఉన్నారు. వయసు మీరిందనే నెపంతో తనకు టికెట్ నిరాకరించడాన్ని ఆయన తీవ్రంగా పరిగణిస్తున్నారని సన్నిహితులు పేర్కొంటున్నారు. అవినీతి, అక్రమాల ఆరోపణలు కానీ..! పార్టీలో తీవ్రమైన గ్రూపుల తగాదాలు కానీ..! లేకపోయినా తమ నాయకుడికి ఎందుకు టికెట్ ఇవ్వలేదని ఆయన అనుచరులు సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అర్ధరాత్రి వరకు అంగామా చేయడంతో మదన్‌రెడ్డి అక్కడికి వచ్చి సర్దిచెప్పాల్సి వచ్చింది. వయో భారమనే ఒకే ఒక కారణం చేత రాజకీయ భవిష్యత్‌కు ఫుల్‌స్టాప్ పెట్టేసుకుంటారా..? లేక మరో సారి ఎన్నికల బరిలోకి దిగుతారా..? అనేది వేచి చూడాలి. ఆయన అనుచరులు మాత్రం బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి స్వతంత్ర అభ్యర్థిగా లేదంటే కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికల్లో పోటీ చేసి తీరాలంటూ వత్తిడి చేస్తున్నారంట. కాంగ్రెస్‌లోకి వెళ్తే టికెట్ కన్‌ఫం చేసేలా మైనంపల్లి హనుమంతారావు మధ్యవర్తిత్వం చేసే అవకాశముందంటున్నారు. మదన్‌రెడ్డి ఇటీవల తన అనుచరులతో హైదరాబాద్‌లోని ఓ ఇంట్లో ప్రత్యేకంగా సమాశమయ్యారు. వచ్చే ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేయాలని అనుచరులు డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. మదన్‌రెడ్డి మాత్రం బీఆర్ఎస్ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలని అనుచరులకు సూచిస్తు సర్ది చెప్పడం విశేషం.

చక్రం తిప్పుతున్న మైనంపల్లి హనుమంతారావు

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి టికెట్ రాని పక్షంలో కాంగ్రెస్‌లోకి లాగేందుకు మైనంపల్లి హనుమంతారావు ప్రయత్నిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి హనుమంతారావు పోన్ చేసిన మాట్లాడారు. వీరిద్దరు కూడా టీడీపీలో కలిసి పనిచేశారు. మెదక్ నుంచి హనుమంతారావు పోటీ చేశారు. 2004లో నర్సాపూర్ నుంచి మదన్‌రెడ్డి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి సునీతా లక్ష్మారెడ్డి చేతిలోనే ఓడిపోయారు. ఆ తర్వాత ఆయన టీఆర్ఎస్‌లో చేరి అదే సునీతారెడ్డిని రెండు సార్లు ఓడించారు. మైనంపల్లి హనుమంతారావు కొడుకు రోహిత్‌కు మెదక్ టికెట్ ఇప్పించుకోనున్నారు. ఇదే జిల్లాలోని నర్సాపూర్‌లో మదన్‌రెడ్డిని కాంగ్రెస్‌లోకి లాగితే మైనంపల్లి తనకు కాంగ్రెస్‌లో మైలేజీ వస్తుందనే అంచనాలో ఉన్నట్లు చెబుతున్నారు. మెదక్ టికెట్ తన కొడుకు రోహిత్‌కు ఇవ్వలేదనే నెపంతోనే హనుమంతారావు బీఆర్ఎస్‌పై తిరుగుబాటు చేశారు. మదన్‌రెడ్డికి కూడా బీఆర్ఎస్ టికెట్ ఇవ్వనందున ఆయన కూడా తిరుగుబాటు చేస్తారా..? పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటారా..? అనేది కొద్ది రోజుల్లోనే తేలనుంది.



ఒంటి కాలుపై నిలబడి నిరసన

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి కలెక్టర్ ఆఫీసు వద్ద ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్స్, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెలో భాగంగా.. బుధవారం ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ మాట్లాడుతూ.. స్వీపర్లకు, మధ్యాహ్న భోజన కార్మికులకు అసెంబ్లీ సాక్షిగా రూ.3000 ప్రకటించిన కేసీఆర్.. ఇప్పటివరకు కార్మికుల ఖాతాలో జమ చేయలేదని మండిపడ్డారు. మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, సురేఖ, సునీత, వహీమ్, సుల్తాన్, సాయమ్మ, రాములు, ఉమా, లత, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-మునిపల్లి

అన్ని దానాల్లో కెల్ల అన్నదానం గొప్పదని శివాజీ యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ అన్నారు. మండలంలోని మేళాసంఘం ఆంజనేయ గణేష్ కమిటీ సభ్యులు వినాయక నవరాత్రుల్లో భాగంగా ప్రత్యేక పూజలు చేపట్టి.. బుధవారం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, చందు, శేఖర్ గౌడ్, కాశినాథ్, ఆంజనేయులు, నరేష్, బస్వరాజ్, ఆంజనేయ దేవస్థానం కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎరుకల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట



నవతెలంగాణ-పటాన్‌చెరు

తెలంగాణ రాష్ట్రంలోని ఎరుకల కులస్థుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం పటాన్‌చెరు పట్టణంలోని ముదిరాజ్ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ఎరుకల సంక్షేమ సంఘం సమాశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఎరుకల సంక్షేమానికి సీఎం కేసీఆర్ రూ.60 కోట్లను కేటాయించడం జరిగిందన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఎనిమిది సొసైటీలకు పందుల పెంపకం కోసం త్వరలోనే స్థలాలు కేటాయించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా బీరంగూడ గుట్టపై ఎరుకల కులస్తుల కోసం 1000 గజాలు కేటాయించి, ఫంక్షన్ హాల్ నిర్మించేందుకు సహకారం అందిస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ అర్హులైన ఎరుకలకు ప్రథమ ప్రాధాన్యత అందిస్తున్నామన్నారు. ఎరుకల సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణను శాసనమండలికి సీఎం కేసీఆర్ ప్రతిపాదించడం జరిగిందనీ, త్వరలోనే ఆమోదం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, ఎరుకల సంక్షేమ సంఘం అధ్యక్షులు యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

మరో దఫా సమరానికి సిద్ధం..

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే.. మరో దశ పోరాటం నిర్వహిస్తామని, అవసరమైతే మరోమారు సమ్మెకు వెళ్తామని సీఐటీయూ సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రెహమాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చొప్పరి రవికుమార్, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలేటి యాదగిరి మాట్లాడుతూ.. రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులు 34 రోజులు సమ్మె నిర్వహించగా.. సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం నమ్మబలికి.. నేడు విస్మరించిందన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందిని రెగ్యులరైజ్ చేసి.. వారికి 60వ జీ.ఓ ప్రకారం వేతనాలను కేటగిరీల వారిగా రూ.15,600, రూ.19600 చెల్లించాలన్నారు. మల్టీపర్పస్ విధానాలను రద్దుచేసి వారికి స్పెషల్ స్టేటస్‌ని కల్పించాలన్నారు. అర్హత కలిగిన కారోబార్‌లను జూనియర్ పంచాయతీ సెక్రటరీలుగా నియమించాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతో పాట ఆదివారం సెలవు కల్పించాలన్నారు. లేని పక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తునికి మహేష్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు అమ్ముల బాలసయ్య, యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొమురయ్య, దేవులపల్లి రాజం మౌళి, రాజ్ కుమార్, ప్రభాకర్, యాదగిరి, మల్లయ్య, రాయనరసు, రాజమౌళి, శంకరయ్య, సంపత్, దేవులపల్లి నరసవ్వ, ఇప్పల శంకర్, కనకవ్వ, యాదవ్వ, రాజవ్వ తదితరులు పాల్గొన్నారు



హబ్సీపూర్ చౌరస్తాలో అంగన్వాడీల రాస్తారోకో

- రోడ్డుపై బైఠాయింపు.. గంట పాటు స్తంభించిన ట్రాఫిక్

నవతెలంగాణ-దుబ్బాకరూరల్

నిరవధిక సమ్మెలో భాగంగా 17వ రోజైన బుధవారం హబ్సిపూర్ చౌరస్తా సిద్దిపేట-రామాయంపేట జాతీయ రహదారిపైఐసిడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని 5 మండలాలకు అంగన్వాడీలు సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. దీంతో గంట పాటు రాకపోకలు స్తంభించాయి. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని అంగన్వాడీ ఉద్యోగులతో మాట్లాడి ఆందోళన విరమింపజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.పద్మా మాట్లాడుతూ.. గత 17 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సమ్మె చేస్తుంటేజ.. ప్రభుత్వం చర్చలు జరపకుండా కాలయాపన చేస్తున్నదన్నారు. అధికారులు నియంతగా వ్యవహరిస్తూ బెదిరింపులకు పాల్పడడం దుర్మార్గమన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ సమ్మెపై నిర్బంధం ప్రయోగించడం చట్ట వ్యతిరేకమని మండిపడ్డారు. గతంలో అంగన్వాడీలతో పెట్టుకున్న ప్రభుత్వాలు తిరిగి మనుగడ సాధించలేదన్న విషయాన్నీ రాష్ట్ర ప్రభుత్వం గుర్తు తెచ్చుకోవాలన్నారు. తదనంతరం సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.భాస్కర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుండా మొండిగా వ్యవహరించడం సరైనది కాదని విమర్శించారు. అంగన్వాడి ఉద్యోగులు ప్రభుత్వాలకు ఇటు ప్రజలకు వారధిగా ఉంటూ అనేక రకాల సేవలు అందిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. వారికి రూ.26 వేల కనీస వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్ ఆయాకు ఐదు లక్షలు, టీచర్లకు రూ. 10 లక్షలు ఇవ్వాలన్నారు. రిటైర్ అనంతరం వేతనంలో సగం పెన్షన్ ఇవ్వడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలన్నారు. లేనియెడల ఈ సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్, సాజిద్, ఎల్లయ్య, స్వామి, అంగన్వాడి యూనియన్ జిల్లా కోశాధికారి పద్మ ,విజయ, నాగరాణి, వసంత, మాదవి, శ్యామల, వీణ,స్వప్న, సురేఖ,పద్మలత, మంజుల, స్వరూప, బాబయ్, లక్ష్మిరమ, పుష్ప, తదితరులు ఉన్నారు.



లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో ముందుకు సాగాలి

- టీఎస్‌హెచ్‌డీసీ చైర్మెన్ చింతా ప్రభాకర్
- కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా నివాళ్లు..



నవతెలంగాణ-సంగారెడ్డి

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ ముందుకు సాగాలని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్ చింతా ప్రభాకర్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఫల పరిశోధన కేంద్రం వద్ద గల ఆయన విగ్రహానికి చింతా ప్రభాకర్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ బుధవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ స్వాతంత్ర సమరయోధుడు, బడుగు బలహీనవర్గాల స్ఫూర్తిప్రధాత అన్నారు. మహనీయుల సేవలు, చరిత్రను భావితరాలకు తెలియజేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని.. అందులో భాగంగానే మహనీయుల జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహిస్తున్నదన్నారు. అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయ సమావేశ మందిరంలో (పాత జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో) ఏర్పాటు చేసిన ఆచార్య లక్ష్మణ్ బాపూజీ జయంతోత్సవ కార్యక్రమంలో చింతా ప్రభాకర్, జెడ్పీసీఈఓ, డీఆర్ఓతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో ఎల్లయ్య మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమర యోధుడుగా, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రముఖ పాత్ర పోషించారని, అందరూ ఆయన సేవలను స్మరించుకోవాలన్నారు. తొలి దశ పోరాటంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేశారని కొనియాడారు. డిఆర్ఓ నగేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని, వారి జీవితం తెరిచిన పుస్తకం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మాకం మల్లేశం, ప్రధాన కార్యదర్శి కొప్పెరి వెంకట హరి హర కిషన్, కోశాధికారి పోల పుండరీకం, ముఖ్య సలహా దారు గొంట్యాల పండరి, ఉపాధ్యక్షులు నక్క రాఘవులు, యాగ్ని మురళి, బూస మల్లేశం, ఉడుత ఆనంద్ కుమార్, మునిపల్లి విశ్వనాథం, మహిళా అధ్యక్షురాలు భోగ విజయలక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ లక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొడపాక యాదగిరి,నక్క కృష్ణమూర్తి, బలభద్ర విద్యాసాగర్, చెన్న బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాడాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యారంగా సమస్యలపై భగత్‌సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు పోరాడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎర్రోళ్ల మహేష్, నల్లవల్లి రమేష్‌లు పిలుపునిచ్చారు. బుధవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో భగత్‌సింగ్ 116వ జయంతి సందర్భంగా గోకుల్ హాస్పిటల్ వద్ద భగత్ సింగ్ విగ్రహానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పూలమాలవేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ స్వతంత్ర కోసం ఉరికంబాన్ని ముద్దాడిన వీరుడు భగత్‌సింగ్ అని అన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినదించిన విప్లవకారుడు రగిలే నిప్పు కణిక అని కొనియాడారు. విద్యార్థులు విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన స్ఫూర్తితో పోరాడాల న్నారు. ఆయన స్ఫూర్తితో ఉద్యమాలు చేస్తూ ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గత ఐదేండ్లుగా స్కాలర్షిప్ రాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీసీ మైనారిటీ గురుకులాలు అద్దె భవనంలో కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే సొంత భవనాలు నిర్మించాలన్నారు. ప్రభుత్వం కార్పొరేట్ విద్యారంగాన్ని ప్రోత్సహిస్తుండడంతో.. ఫీజులు కట్టలేక విద్యార్థుల తల్లితండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాబట్టి ప్రభుత్వ విద్యారంగానికి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయా లని, ప్రయివేటు యూనివర్సిటీలను ఆహ్వానించడాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థులు, యువకులు భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమాల బాట పట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, నవీన్, అనిల్, కుమార్, శ్రీకాంత్, నాని తదితరులు పాల్గొన్నారు.

భారత్‌నగర్ రోడ్డుకు మరమ్మతులు





నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణం నుంచి అల్గోల్ బైపాస్ గుండా భారత్‌నగర్ , బీదర్ అల్గోలు వెళ్లే రోడ్డు వర్షానికి గుంతలు పడడంతో.. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారని సోమవారం నవతెలంగాణలో ప్రచురితమైన వార్తను అధికారులు స్పందించారు. వెంటనే రోడ్డుపై తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. రోడ్డు మంజూరై ఏండ్లు గడుస్తున్న వర్షం కురిసినప్పు గానీ.. పత్రికల్లో వార్తలు వచ్చినప్పుడు గానీ తాత్కాలిక మరమ్మతులు చేసి అధికారులు చేతులు దులుపు కుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. శాశ్వత పరిష్కారానికి ఇంకెన్ని ఏండ్లు వేచి చూడాలని ప్రశ్నిస్తున్నారు.

ఓడీఎఫ్‌లో ఐఎన్‌టీయూసీ సమ్మెకు ఎమ్మెల్యే మద్దతు



నవతెలంగాణ-కంది

కార్మికుల డిమాండ్ పట్ల ఓడీఎఫ్ సీజీఎం నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేస్తున్నారు. ఈ ధర్నాకు సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి బుధవారం మద్దతు తెలిపారు. మహా ధర్నా శిబిరానికి వెళ్ళి కార్మికుల సమస్యలు, డిమాండ్‌లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 10 రోజుల్లో సీజీఎం అపాంట్‌మెంట్ తీసుకుంటానన్నారు. ఇవ్వకపోతే రెండోసారి, మూడోసారి కూడా అపాయింట్‌మెంట్ అడుగుతానన్నారు. అప్పటికీ ఇవ్వకపోతే 4వ సారి ఇక్కడ 2500 మందితో దీక్ష చేస్తానన్నారు. లేదంటే 5వేల మందితో సీజీఎం కార్యాలయాన్ని ముట్టడి స్తామన్నారు. కార్మికుల డిమాండ్‌లను వెంటనే యాజమాన్యం తీర్చాలన్నారు. కార్మికులకు తన పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎఫ్ఎంకే కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

దళితులకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలి



నవతెలంగాణ-కొండాపూర్

దళితులందరికీ 300 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ఇవ్వాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్ డిమాండ్ చేశారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో మండలంలోని మల్కాపూర్ అవాస గ్రామం కుతుబ్షాయిపేట్‌లో బుధవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. దళితులకు ఇచ్చే 101 యూనిట్ల ఉచిత విద్యుత్.. అధికారుల నిర్లక్ష్యం వల్ల అమలు కావడం లేదన్నారు. 101 యూనిట్ల ఉచిత విద్యుత్ జీవో నెంబర్ 342ను అన్ని గ్రామాల్లో దళిత కుటుంబాలకు వర్తింపజేయాలన్నారు. విద్యుత్ యూనిట్లలో తేడాలు వస్తున్నాయని.. 30 రోజులకే విద్యుత్ బిల్లులు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ప్రతీ దళిత కుటుంబానికి 300 యూనిట్లకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె.రాజయ్య, గ్రామ దళితులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్పీఆర్డీ జహీరాబాద్ నియోజకవర్గ కమిటీ ఎన్నిక





నవతెలంగాణ-జహీరాబాద్

ఎన్పీఆర్డీ జహీరాబాద్ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ప్రకాష్ మొగుడంపల్లి, అధ్యక్షులుగా కొనింటి నర్సింలు జహీరాబాద్, ఉపాధ్యక్షులుగా రాజ్‌కుమార్ మొగుడంపల్లి, జ సంజీవ్ జహీరాబాద్ టౌన్లో, పాల్‌రెడ్డి న్యాల్కల్, శోభారాణి ఝరాసంఘం, శివరాజ్ జహీరాబాద్ కార్యదర్శిగా ఆశ్వాక్ అహ్మద్ మోగుడంపల్లి, సహాయ కార్యదర్శులుగా అంజద్ జహీరాబాద్ టౌన్, బిస్మిల్లా ఝరాసంగం, సుభాష్ జహీరాబాద్, మల్లయ్య స్వామి న్యాల్కల్, మచ్చేందర్ జహీరాబాద్ రూరల్ ఎన్నికయ్యారు. వారితో పాటు పలువురు కమిటీ సభ్యులను కూడా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలో వికలాం గులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. జహీరాబాద్ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నా.. నిరుద్యోగ, వికలాంగులకు ఉపాధి దొరకడం లేదన్నారు. ప్రైవేట్ పరిశ్రమల్లో నిరుద్యోగ వికలాంగులకు నాలుగు శాతం ఉద్యోగాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ కేంద్రంలో వికలాంగుల కోసం ప్రత్యేకంగా కమ్యూనిటీ హాల్ నిర్మించాలన్నారు. గృహలక్ష్మి పథకంలో ఐదుశాతం కేటాయించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంపులు నిర్మించాలని డిమాండ్ చేశారు. కాగా ఆయా సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 16న జరిగే ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు



విద్యుత్ స్తంభాలు ఏర్పాటు హర్షణీయం

నవతెలంగాణ-పుల్కల్

మండల కేంద్రంలో ఉన్న పోచమ్మ దేవాలయం వరకు నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రం నుంచి పోచమ్మ దేవాలయం సుమారు కిలోమీటర్ దూరంలో ఉన్నందున.. అక్కడికి వెళ్లాలంటే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని అధికార పార్టీ నాయకులు పలుమార్లు స్థానిక మండల అధ్యక్షురాలైన చైతన్య విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పీచైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతో వారు స్పందించి పుల్కల్ గ్రామంలో నిర్మించిన డబుల్ ఇండ్ల దగ్గరి నుంచి పోచమ్మ దేవాలయం వరకు నూతన స్తంభాలు, నూతన ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేశారు. దీంతో వారికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రావణ్ కుమార్, ఉపసర్పంచ్ నర్సింలు, గ్రామ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి, సహకార సంఘం డైరెక్టర్ మహేష్ బాబు, బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ మండలాధ్యక్షులు మొహమ్మద్ అబిక్, గ్రామాధ్యక్షులు లోకేష్, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.



ఇనాం భూములకు పట్టాలివ్వండి

నవతెలంగాణ-పుల్కల్


పుల్కల్ గ్రామంలో ఉన్న ఇనాం భూముల లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ పుల్కల్ తహసీల్దార్‌కు సర్పంచ్ శ్రావణ్ కుమార్ బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని గ్రామాల్లో ప్రభుత్వం ఇనాం భూములకు పట్టాలు ఇస్తున్నందున.. పుల్కల్ గ్రామంలో ఉన్న లబ్ధిదారులకు కూడా వెంటనే పట్టాలివ్వాలన్నారు. కాగా తహసీల్దార్ స్పందించి.. ఈ విషయాన్ని వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి.. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రావణ్ కుమార్, ఉప సర్పంచ్ నర్సింలు, నాయకులు గడ్డం పోచయ్య, దామోదర్ కిషన్ రావు తదితరులు ఉన్నారు.



సాయి భగవాన్ కాలనీలో మహా అన్నదానం

నవతెలంగాణ-అమీన్‌పూర్

మున్సిపల్ పరిధిలోని సాయిభగవాన్ కాలనీ రోడ్ నెంబర్ వన్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద బుధవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అన్నదానాన్ని, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. మున్సిపాలిటీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, వివిధ కాలనీల వాసులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని.. అన్నదాన ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సాయి భగవాన్ కాలనీ రోడ్ నెంబర్ వన్ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



.జిన్నారంలో అంగన్వాడీల భారీ ర్యాలీ

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంలోని దీక్షా శిబిరం నుంచి ఊరేగింపుగా అంగన్వాడీలు భారీ ర్యాలీ నిర్వహించారు. తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, నిర్ణీత వేతనం, ఇతరత్రా సౌకర్యాలు, ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు, ప్రకటించిన అంశాలు వెంటనే అమలు చేయాలన్నారు. స్థానికంగా గల అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని అంగన్వాడీలో మూకుమ్మడిగా తమ న్యాయమైన సమస్యల పరిష్కారాన్ని కాంక్షిస్తూ ఓ వినతి పత్రాన్ని అంబేద్కర్ విగ్రహానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల అంగన్వాడీలు రాధిక సుజాత నాగమణి, భాగ్యలక్ష్మి రాధిక, జయమాల, శోభ, నిర్మల, విజయలక్ష్మి బృందాలు పాల్గొన్నాయి.

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు కొనసాగిస్తాం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్‌చెరులో బాపూజీకి ఘన నివాళి





నవతెలంగాణ-పటాన్‌చెరు

తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిస్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన బాపూజీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ఘన నివాళ్లర్పించారు. అనంతరం స్థానిక పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలను, ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందించాలని సొంత నిధులతో బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన రాజకీయ అవకాశాలు కావాలని కోరుకున్న వ్యక్తుల్లో ప్రథముడు బాపూజీ అని కొనియాడారు. తొలి దశ మలిదశ తెలంగాణ పోరాటంలో బాపూజీ పాత్ర మరువలేనిదని అన్నారు. ఆయన ఆశయ సాధనకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పీటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జీహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మహోన్నతుడు లక్ష్మణ్ బాపూజీ..

నిరంకుశ నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహోన్నతుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఎస్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ప్రత్యేక తెలంగాణ కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలిపెట్టిన పోరాట పటిమ గలిగిన వ్యక్తి అన్నారు. ఆయన్ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు వెంకటేశ్, రాజ్ కుమార్, నాయకులు శ్రీనివాస్,సురేష్,శ్రీను, రాము రెడ్డి,కిషోర్, ప్రవీన్, జంగయ్య, ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కల్పగూరు గ్రామం, మంజీరా డామ్ వద్ద బుధవారం తెలంగాణ సాంస్కృతిక సారథి బృందంతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలోని పర్యాటక ప్రదేశాలు, రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన పాటలను కళాకారులు పాడారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ అధికారి సతీష్, జిల్లా యువజన క్రీడల అధికారి జి.రాంచందర్‌రావు, కార్యాలయ సిబ్బంది వెంకట రమణ చారీ, మేనేజర్, ప్రభు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులు

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.3.56 కోట్ల విలువైన పనులకు ప్రారంభోత్సవం



నవతెలంగాణ-పటాన్‌చెరు

కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులు కల్పించడంతోపాటు, మెరుగైన ఫలితాలు సాధిస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మనబడి ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించి.. చిట్కుల్ గ్రామం నుండి లగ్దారం గ్రామాలను అనుసంధానిస్తూ నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభిం చారు. మొత్తం మూడు కోట్ల 56 లక్షల రూపాయలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీళ్లు, వైద్యంతో పాటు విద్యారంగానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ప్రతీ పాఠశాలలో తెలుగుతోపాటు ఇంగ్లీష్ మాధ్యమాన్ని ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. దీంతోపాటు మన ఊరు మనబడి ద్వారా ప్రతి పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించా న్నారు. ప్రభుత్వ పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం వ్యాప్తంగా మొదటి విడతగా ఎంపిక చేసిన 55 పాఠశాలల్లో పనులు పూర్తి చేసినట్టు చెప్పారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే జీఎంఆర్‌కు ఘన స్వాగతం పలికారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ఎంపీటీసీలు మంజుల శ్రీశైలం యాదవ్, మాధవి నరేందర్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంఈఓ రాథోడ్, సీనియర్ నాయకులు దశరథరెడ్డి, వెంకటరెడ్డి, గ్రామ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-జహీరాబాద్

గ్రామాలభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. మండలంలోని తూంకుంట గ్రామంలో ఆర్‌జీపీఎస్, సీడీపీ, జీపి ఫండ్స్ రూ.35 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని సర్పంచ్ కర్నె రాజుతో కలిసి ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో గూడాలను, తాండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడమే కాకుండా.. తూంకుంట గ్రామ అభివృద్ధికి ఎన్నో నిధులను కేటాయించామన్నారు. సర్పంచ్ రాజు మాట్లాడుతూ.. గ్రామంలో సీసీరోడ్లు, డ్రైన్‌ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మెన్ పెంటారెడ్డి, ఇప్పేపల్లి పీఏసీఎస్ చైర్మెన్ దాసరి మచ్చందర్, రైతు సమన్వయ అధ్యక్షులు తాజుద్దీన్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, ఎంపీటీసీ లు బేగరి శంకర్, బస్వారాజ్, సర్పంచ్‌లు చిన్న, అబ్రహం, విజయ్, రాజు, డిప్యూటీ సర్పంచ్ ఓనంరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాళాలు పగలగొట్టిన వారిపై కేసు నమోదు చేయాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

అంగన్వాడీ ఉద్యోగులు చట్టపరంగా తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తుంటే.. పరిష్కారం చేయకుండా అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టడం దుర్మార్గమని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సింహారెడ్డి అన్నారు. అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టిన వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని బానూర్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ.. అంగన్వాడీలకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఇతర డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన వారిని బెదిరించి నాగులపల్లి, సందుగూడెం, వెలిమెల అంగన్వాడీ సెంటర్లు తెరవాలని బలవంతంగా తాళాలు పగలగొట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. అంగన్వాడీ సెంటర్స్‌లో వంట గ్యాస్ సిలిండర్లు, వంట సామగ్రి, ప్రీస్కూల్ కిట్స్, రికార్డులు, డబ్బులు ఇలా అనేకం ఉన్నాయన్నారు. సెంటర్ల తాళాలు ఎవరైతే పగలగొట్టారో వారే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పగలగొట్టిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో విజయలక్ష్మి హెల్పర్లు పాల్గొన్నారు.

కల్లుగీత వృత్తిదారులందరికీ రూ.లక్ష సాయమివ్వాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

కల్లుగీత వృత్తి దారులందరికీ లక్ష రూపాయల ఆర్థిక సాయం ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆశన్న గౌడ్, రమేష్‌గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ ఐదును విడుదల చేసి చేతి వృత్తిదారులందరికీ బీసీ కార్పొరేషన్ ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించిందన్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా కల్లుగీత కార్మికులు 13000 పైచిలుకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో చేసుకున్నారన్నారు. కానీ ఇప్పటివరకు మొదటి కొన్ని కులాల వారికి లక్ష రూపాయల చెక్కులు ఇచ్చారన్నారు. మళ్లీ రెండో దఫా లబ్ధిదారుల ఎంపిక జరుగుతున్నదని.. కానీ ఇప్పటివరకు ఒక్క గౌడ కులస్తుడికి కూడా లక్ష రూపాయల ఆర్థిక సాయం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 5 ప్రకారం కల్లుగీత వృత్తిదారులకు, గౌడ కులస్తులందరికీ ఆర్థిక సాయం అందించాలన్నారు.

అంగన్వాడీల సమ్మెకు ఆవుల రాజిరెడ్డి మద్దతు

- సమ్మె ఖర్చుల నిమిత్తం రూ.10 వేల సాయం



నవతెలంగాణ-హత్నూర

సమస్యల పరిష్కారానికి గత కొన్ని రోజులుగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు బుధవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని, వారికి రూ.26,000 కనీసవ వేతనం ఇవ్వాలన్నారు. పెన్షన్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలన్నారు. వారి నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. అలాగే సమ్మె ఖర్చుల కోసం రూ.10 ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం.ఏ.హకీమ్, నర్సాపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రియాజ్ అలీ, నర్సాపూర్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుజాత సత్యం, మండల పార్టీ అధ్యక్షుడు కర్రె కృష్ణ, దౌల్తాబాద్ సర్పంచ్ కోన్యాల వెంకటేశం, మనిదీప్, అల్తాఫ్, శివరాజ్, సీఐటీయూ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోపాటు క్రమశిక్షణా అవసరం





నవతెలంగాణ-న్యాల్‌కల్

విద్యార్థులకు విద్యతోపాటు క్రమశిక్షణా అవసరం అని హద్నూర్ ఎస్సై రాము నాయుడు అన్నారు. రేజింతల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల ఎస్సై బుధవారం అవగాహన కల్పించారు. విద్యార్థులు కొత్త నెంబర్ల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్‌తో, ఆన్‌లైన్‌లో అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త ఉండాలన్నారు. అంతకుముందు ఎస్సైకి విద్యార్థులు స్వాగతం పలికారు. సర్పంచ్‌తో పాటు ఉపాధ్యాయ బృందం ఎస్సైని శాలువా పూలమాలతో సన్మానించారు. ప్రధానోపాధ్యాయులుగా ఇటీవలే వచ్చిన బదిలీపై వచ్చిన గురునాథ్‌ను సర్పంచ్ కుతుబోద్దీన్, ఉపాధ్యాయ బృందం శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యూనిఫాంలు అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణంలో సర్పంచ్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఎస్సై మొక్కలు నాటారు. ఈ సమావేశంలో రేజింతల్ సర్పంచ్ కుతుబోద్దీన్, పాఠశాల హెచ్ఎం గురునాథ్, ఉపాధ్యాయులు లాలయ్య, విట్టల్, సవిత, జ్యోతి, పంచాయతీ సెక్రెటరీ రాంప్రసాద్, పోలీస్ సిబ్బంది సుధాకర్, విద్యార్థులు ఉన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు పేస్కేల్ వర్తింపజేయాలి



నవతెలంగాణ-జహీరాబాద్

ఫీల్డ్ అసిస్టెంట్లకు పేస్కేల్ వర్తింపచేయాలని బీఆర్‌టీ యూ జిల్లా అధ్యక్షులు నవీన్ తేజ డిమాండ్ చేశారు. బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాటాడుతూ.. ఉపాధి హామీ చట్టంలో కీలకంగా పనిచే స్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు సరైన వేతనం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. 4779 జీ.ఓ ప్రకారం.. కొందరికి రూ.6000, మరికొందరికి రూ.7500, ఇంకొందరికి రూ.8900 జీతం వస్తున్నదన్నారు. కాబట్టి జీ.ఓ 4779ను రద్దు చేసి.. అందరికీ సమానంగా వేతనమివ్వాలన్నారు. సమ్మెకు ముందు చేసిన జీతాలు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయని.. వెంటనే వాటిని విడుదల చేయాలన్నారు. ఇప్పటికి రెండుసార్లు పీఆర్సీని కూడా కోల్పోయారన్నారు. ఈజీఎస్‌లో మిగతా ఉద్యోగుల మాదిరిగానే ఫీల్డ్ అసిస్టెంట్లను ఎఫ్‌టీఈగా గుర్తించి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. సమ్మె కాలంలో 87మంది మరణించారని.. వారి కుటుంబాలను కూడా ఆదుకోవాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు.

ఆశాలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనమివ్వాలి











నవతెలంగాణ-సంగారెడ్డి

రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనంతో పాటు.. ఉద్యోగ భద్రత, మౌళిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ మూడ్రోజులుగా ఆశా వర్కర్లు సమ్మె చేస్తున్నారు. సమ్మెలో భాగంగా బుధవారం పీహెచ్‌సీల ఎదుల నిరసన చేపట్టారు. ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించేవరకు సమ్మె విరమించబోయేది లేదని వారు స్పష్టం చేశారు.

సంగారెడ్డిలోని ఇందిరా కాలనీలో గల పీహెచ్‌సీ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశాలు సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి పాల్గొని మాట్లాడారు. 18 ఏండ్లుగా ఆశా వర్కర్లు సేవలందిస్తున్నారని.. వారికి ఇప్పటివరకు కనీస వేతనం ఇవ్వకం పోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం చేపట్టిన అనేక ట్రైనింగులు వారు పొందారని, రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్లైన్ పనులు చేస్తున్నారన్నారు. బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారన్నారు. వాటితోపాటు గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు, ఇతర ప్రజలకు సేవలు అందిస్తు న్నారన్నారు. కరోనా సమయంలోనూ ప్రాణాలకు తెగించి.. సేవలందించారన్నారు. అలాంటి వారికి రూ.9750 పారితోషకాన్ని మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తున్న దన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. ఆశాల సమ స్యలను పరిష్కరించాలన్నారు. సమ్మె వల్ల ప్రజలు పడే ఇబ్బందులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ల నాయకురాలు వరలక్ష్మి, వీరమని, శారద, ప్రమీల, జ్యోతి, సునీత, సబిత, అరుణ, భారతి తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : స్థానిక పీహెచ్‌సీ ఎదుట ఆశా వర్కర్లు చేపట్టిన సమ్మెలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. కనీస వేతనాలు లేకుండా ఆశా వర్కర్లు వెట్టి చాకిరి చేస్తున్నారన్నారు. వారికి పారి తోషకంతో పాటు పారితోషకాలు లేని అనేక అదనపు పనులను ఆశాలతో ప్రభుత్వం పనిచేస్తుయన్నదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి.. వారికి రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనాలివ్వాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ శశికళ, స్వప్న, స్వరూప, మాధవి, శోభ, యాదమ్మ, వాణి, రాణి, తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ రూరల్ : మూడోరోజు ఆశాల సమ్మెలో సీఐటీయూ జిల్లా నాయకులు చిరంజీవి పాల్గొని మాట్లాడారు. మూడ్రోజులుగా ఆశా వర్కర్లు సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఎన్నో ఏండ్లుగా ప్రజలకు పలు రకాల సేవలందిస్తున్న వారికి కనీస వేతనం కల్పించకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. వారి సమస్యలను పరిష్కరించాల్సన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు భారతి, లక్ష్మి, సాయవ్వ, సుజాత, తులసి, రేష్మ బేగం, కవిత తదితరులు పాల్గొన్నారు.

ఝరాసంగం : మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుంచి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వరకు ఆశాల వర్కర్లు ర్యాలీ నిర్వహించారు. ఆసుపత్రి ఎదుట ధర్నా చేపట్టారు. వారికి ఉద్యోగ భద్రతతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్, జీవిత బీమా, ప్రభుత్వ గుర్తింపు కార్డులు, మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండాపూర్ : మండల కేంద్రంలోని పీహెచ్‌సీ సబ్ సెంటర్ ఎదుట చేపట్టిన సమ్మెలో సీఐటీయూ నాయకులు, కాల్లుగీత కార్మిక సంఘం నాయకులు శ్రీకాంత్ గౌడ్, బాబు రావులు మాట్లాడుతూ.. గత మూడ్రోజులుగా ఆశా వర్కర్లు సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్టు వ్యహరిం చడం సరికాదన్నారు. గత 18 ఏండ్లుగా ఆశాలు సేవలం దిస్తున్న వారికి కనీస వేతనం ఇవ్వకపోవడం దుర్మార్గ మన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలన్నారు. లేని యెడల పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల నాయకులు తుల్జమ్మ, అనిత, విజేత, అమృతమ్మ, ప్రేమలమ్మ, బాలమ్మ పాల్గొన్నారు.

జెడ్పీ విద్యార్థుల ర్యాలీ, మానవ హారం



నవతెలంగాణ-మర్కుక్

అజాదిక అమృత్ మహోత్సవంలో కొనసాగింపుగా పీఎం నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు మేరీ మిట్టీ మేరా దేశ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్ విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ద్వారా గ్రామ ప్రజలకు ప్రధానమంత్రి మోడీ సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా ఐదు రకాల ప్రంచప్రణ ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా హెచ్.ఎం వెంకటేశం, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి బాస్కర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అసువులు బాసిన స్వాతంత్ర సమరయోధులందరిని పేరుపేరునా గుర్తు చేసుకుంటూ వారి త్యాగఫలాలు అనుభవిస్తున్న మనం మన దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరం కంకణబద్దులు కావాలన్నారు. దేశ వారసులమైన మనందరం మనదేశ గౌరవాన్ని ఇనుమడింప చేయాలని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థితికి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్. వందన, పి. పద్మా రెడ్డి, ఏ. నాగేశ్వరరావు , కే విద్యాధర్ రెడ్డి ,ఎం రమణారావు, జి. లావణ్య, ఎం.వి.రమాకాంతరావు, ఎం. సిద్దయ్య, కే .సంతోష, వి రజిని, శ్రీలత, విద్యార్థులు తదితరులున్నారు.

మహిళా చట్టాలపై అవగాహన కల్పించిన సీఐ



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలంలోని అర్జునపట్ల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బుధవారం బాలికలు, మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి చేర్యాల సీఐ పి. సత్యనారాయణ రెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే పరిణామాలు, ఇవి టీజింగ్ సైబర్ క్రైమ్స్ , డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు వాడటం వల్ల జరిగే పరిణామాల గూర్చి వివరించారు. ఆన్లైన్ మోసాలు,ఆన్లైన్ న్యూడ్ కాల్స్ , వరకట్నం తదితర అంశాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్ర రెడ్డి,కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు, అధ్యాపకులు, షీ టీమ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కే వెంకటాపూర్‌లో స్వచ్ఛభారత్



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కే వెంకటాపూర్ గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులందరూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి గల్లీలో మురుగునీరు ఉండకుండా, చెత్త లేకుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టుముట్టు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అపరిశుభ్రంగా ఉన్నట్లయితే ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉంది ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శేఖర్, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అక్కల దుబ్బరాజు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దయాకర్, ఎంపీటీసీ భాగ్యలక్ష్మి సిద్ధ రాములు, మహిపాల్ ,జనగామ రాజేందర్ నందు పెంటయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

సైబర్ నేరాలపై యువతకు అవగాహన



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద గ్రామ యువకులకు స్థానిక ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని యువకులు జాగ్రత్తగా ఉండాలన్నారు. మీ యొక్క సెల్ ఫోన్ లకు మెసేజ్ వచ్చి ఓటీపీ నెంబర్ ఎవరికి చెప్పవద్దన్నారు. చెప్పినట్లయితే మీ యొక్క అకౌంట్లో డబ్బులు పోతాయన్నారు. బైకులపై వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలన్నారు. హెల్మెట్ ధరించినట్లయితే మీ ప్రాణాలకు కాపాడుకున్న వారవుతారన్నారు. లైసెన్సు లేకుండా బైకులుగాని ఆటోలుగాని ఎలాంటి కాగితాలు లేకుండా బైకులు ఖరీదు చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జైపాల్ రెడ్డి, కానిస్టేబుల్ విజయ్, రజాక్, ఏగొండ గ్రామ యువకులు నాయిని లక్ష్మణ్ బజార్ ప్రశాంత్ గౌడ్ పెద్ద పైడి నవీన్ రెడ్డి, చెరివిరాల వెంకటయ్య, గణేష్ మండపాల యువకులు తదితరులు పాల్గొన్నారు

మతసామరస్యానికి మచ్చు తునుక

నవతెలంగాణ-పాపన్నపేట:మత సామరస్యాన్ని పరి రక్షించడంలో మచ్చుతునకగా నిలిచాడు మండల కేంద్రమైన పాపన్నపేటకు చెందిన ఒక ముస్లిం యువకుడు. వివరాలలోకి వెళితే మండల కేంద్రమైన పాపన్నపేటలో మంగళవారం రాత్రివినాయక నిమజ్జనంలో భాగంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ మందిర్ వద్ద వినాయకుని నిమజ్జనం నిర్వహించారు. ఈ సందర్భంగా లడ్డు వేలం నిర్వహించగా గ్రామానికి చెందిన ఒక ముస్లిం యువకుడు చిన్న కటికె హనీఫ్ ఎజా. 10,116లకు వేలం పాట పాడి వినాయకుని ప్రసాదం లడ్డూను కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా గ్రామస్తులతో పాటు వినాయక మండలి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. మత సమరస్యానికి ఇది ఒక మచ్చు తునకగా వారు అభివర్ణించారు.

పాఠశాలలను సందర్శించిన డీఈవో



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌ను ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి రాధా కిషన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మన బడి పనులను వెంటనే ప్రారంభించాలని ఎస్ఎంసి చైర్మన్‌లను కోరారు. ప్రాథమిక పాఠశాలకు రూ.1.86 కోట్లు మంజూరైనాయని పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు మండల విద్యాధికారి నీలకంఠం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, లక్ష్మీ నరసింహులు, పంజా మహేందర్, ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బక్కోళ్ల బాగులు, తదితరులు పాల్గొన్నారు

ఏడుపాయల హుండీ ఆదాయం రూ.30.76 లక్షలు

నవతెలంగాణ -పాపన్నపేట

ప్రముఖపుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గా భవా ని మాత ఆలయ హుండీ ఆదాయం రూ.30,76,76, 451 లు వచ్చినట్లు ఆలయ ఈవో మోహన్ రెడ్డి, చైర్మన్ బాల గౌడ్, వెల్లడించారు. హుండీ లెక్కింపు కార్యక్రమానికి దే వాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శివరాజ్, హాజరు కాగా బుధవారం గోకుల్ షేడ్ లో శ్రీ భ్రమరాంబికా సేవ సమితి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. 83 రోజులకు గాను రూ.30,76,76,451ల ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూధన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రవి వీర్ కుమార్, నర్సింలు, యాదగిరి,రాజు, వరుణాచారి, మహేష్, నరేష్, శ్రీనివాస్ శర్మ శంకర్ శర్మ తోపాటు సేవా సమితి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

ఎంపీ స్వంత ఖర్చులతో లెర్నింగ్ లైసెన్స్ పంపిణీ



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక నియోజకవర్గంలో యువతీ యువకులకు ఇచ్చిన మాట ప్రకారం లైసెన్సులతో పాటు హెల్మెట్లను పంపిణీ చేస్తామని మెదక్ ఎంపీ ,దుబ్బాక అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం దుబ్బాక పట్టణంలోని తిరుమల ఫంక్షన్ హాల్లో దుబ్బాక మండలానికి చెందిన 1470 మంది యువతీ, యువకులకు తన సొంత ఖర్చుతో ఉచితంగా లర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్ లను దుబ్బాక మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరికీ లైసెన్స్ ఉండాలనే ఉద్దేశంతో తాము ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మనోహర్ రావు, రొట్టె రాజమౌళి,బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఏల్లారెడ్డి, మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాస్,మున్సిపాల్టీ అధ్యక్షుడు భూపాల్, ఆత్మ కమిటీ ఛైర్మెన్ నమిలి భాస్కర చారి,పీఏసిఎస్ ఛైర్మెన్ షేర్ల కైలాసం, బీఆర్ఎస్ నాయకులు కిషన్ రెడ్డి,భూం రెడ్డి, జీడిపల్లి రవీందర్, చింతల కృష్ణ, పెరుడి దయాకర్ రెడ్డి, మంద చంద్ర సాగర్, రాజయ్య శంకర్, కుమార్, ఉన్నారు

నామమాత్రంగా పారిశుద్ధ్య చర్యలు

అపరిశుభ్రంగా ఎంపీడీవో కార్యాలయ పరిసరాలు

స్వచ్ఛత గ్రామపంచాయతీలకైన మండల పరిషత్ కు వర్తించదా....?



నవతెలంగాణ-మద్దూరు

మండల పరిషత్ కార్యాలయం చుట్టూ వేపుగా పిచ్చి మొక్కలు గడ్డి మొలకెత్తడంతో. గత నాలుగు రోజుల క్రితం నవతెలంగాణ పత్రికలో కార్యాలయంలో పిచ్చి మొక్కలు గడ్డి అనే శీర్షిక ప్రచురించడంతో ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్, కార్యాలయం చుట్టూ ప్రదక్షణ చేసుకునే విధంగా కంటిచూపు చర్యగా నామమాత్రంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామాలలో స్వచ్ఛత గ్రామాలుగా తీర్చిదిద్దాలని పదేపదే జిల్లా అధికారులు. మండల అధికారులు. కిందిస్థాయి సిబ్బందికి సూచించడంతో కిందిస్థాయి సిబ్బంది గ్రామాలను స్వచ్ఛత గ్రామాలుగా తీర్చిదిద్దుతుంటే. మండల పరిషత్ అధికారి మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ తన కార్యాలయం చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.మండల పరిషత్ కార్యాలయ పరిసరాల చుట్టూ పారిశుద్ధ్య చర్యలు చేపట్టని ఎంపీడీవోపై జిల్లా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు,

అంగన్వాడీల ఆధ్వర్యంలో వంటావార్పు





నవతెలంగాణ-నర్సాపూర్

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడి టీచర్లు, ఆయాలు గత 17 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో బుధవారం నర్సాపూర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సమ్మె చేస్తున్న స్థలంలో వంటావార్పు కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ ,అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రేగోడు

అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సర్దార్, మెదక్ జిల్లా సీఐటీయూ అధ్యక్షులు ఏ మల్లేశం డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెకు వారు మద్దతు పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే ప్రశ్నించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

వలస నేతలకు కాంగ్రెస్‌లో చోటు లేదు

- కాంగ్రెస్ కోసమే బతికాం.. కాంగ్రెస్ కోసమే చస్తాం
- పార్టీని బలోపేతం చేశాం. ఇంకోకరి చేతిలో పెడితే ఒప్పుకోము
- మైనంపల్లి రోహిత్ తీరుపై అభ్యంతరం
- మెదక్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో నిర్ణయం



నవతెలంగాణ-మెదక్

కాంగ్రెస్‌లో వలస నేతలకు చోటు లేదని పీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ పేర్కొన్నారు. బుధవారం మెదక్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గడచిన పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసమే తాము పనిచేశామని, అవసరమైతే పార్టీ కోసం ప్రాణ త్యాగాలకు సిద్ధమని మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు తీర్మానం చేయడం జరిగిందన్నారు. మెదక్‌లో కాంగ్రెస్ పార్టీ కోసం బతికామని, దాని కోసమే చస్తామని వెల్లడించారు. గత పదిహేనేళ్ళుగా కాంగ్రెస్‌ను నియోజకవర్గంలో తిరుగులేని శక్తిగా తయారు చేశామన్నారు. మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి విధానాలపై పోరాటం చేసి కాంగ్రెస్‌కు ఎనలేని గౌరవం తెచ్చిపెట్టామని వెల్లడించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుంచి చిన్న కార్యకర్తకు టికెట్ ఇచ్చినా గెలిచే పరిస్థితికి వచ్చిందంటే అది తమ ఘనత మాత్రమేనని పేర్కొన్నారు. చీమలు పెట్టిన పుట్టలు పాములకు ఇరువైనట్లు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీని వలస నేతల చేతిలో పెడితే ఒప్పుకోమని హెచ్చరించారు. సమయానికి వచ్చి టికెట్ అడగడం అసమంజసమన్నారు. తాడు బొంగురం లేని నేతలు తామే అభ్యర్థులమని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ నియమావళిని అతిక్రమించి కాంగ్రెస్ అభ్యర్థి తానేనంటూ ఒక నేత పార్టీలో చేరకముందే ప్రకటించడం వారి అవివేకానికి నిదర్శనమని వెల్లడించారు. వలస నేతలు వెనుక సీటులోనే ఉండాలని, ముందు వరుసలో ఉంటే ఇప్పటివరకు కాంగ్రెస్‌లో కొనసాగిన కార్యకర్తలను అగౌరవపరిచినట్లేనని విశ్లేషించారు. ఇంతకాలం అధికార పార్టీలో కొనసాగిన నేతలు కాంగ్రెస్ లో గాలి వీయగానే మెదక్ టికెట్ తమదేనని ప్రకటించడం వారి ఆధిపత్య పోకడలకు నిదర్శనమని చెప్పారు. ఈ సంస్కృతి మంచిది కాదన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలపై దండయాత్ర చేస్తామన్నారు. కాంగ్రెస్ టికెట్ నాదేనని చెప్పుకోవడం మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పంతులు భూమన్న, నాగిరెడ్డి, అక్బర్ భాయ్, అసెంబ్లీ యువజన ఉపాధ్యక్షులు భరత్ గౌడ్, చిన్న శంకరంపేట్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్, చిన్నశంకరంపేట్ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షుల మల్లేష్, పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ చౌదరి, రామాయంపేట మండల్ ఎస్టీ సెల్ అధ్యక్షులు చందర్ నాయక్, మెదక్ మండల్ ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్, చిన్న శంకరంపేట్ మండల్ ఎస్టీ సెల్ అధ్యక్షులు రవి చంద్, నర్సింలు నాయక్, డాకి నాగేందర్, సంపత్, చింటూ, సురేష్, నరేష్, శ్రవణ్, యశ్వంత్, సాయి, సతీష్, పాల్గొన్నారు.

వరస చోరీలతో భయం గుప్పెట్లో గ్రామం

- రెచ్చిపోతున్న దొంగలు

నవతెలంగాణ-పాపన్నపేట

వరుస చోరీలతో కుర్తివాడ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. రెండు రోజుల వ్యవధిలోనే కుర్తివాడ గ్రామానికి చెందిన ఇద్దరి కుటుంబాల్లో చోరీలు జరగడంతో పోలీసులకు సవాలుగా మారింది. కళ్లల్లో కారం కొట్టి పుట్టి శ్వేత మెడలో ఉన్న రెండున్నర పుస్తెలతాడును అపహరించిన ఘటన మరువక ముందే బుధవారం అదే గ్రామానికి చెందిన పట్లోళ్ల నాగరాజు ఇంట్లో ఇద్దరు దొంగలు చొరబడి సుమారు నాలుగు నుంచి ఐదు తులాల బంగారు పెద్ద గొలుసు, మాటినీలు ఎత్తుకెళ్లారు. నాగరాజు పనుల నిమిత్తం బయటకు వెళ్ళగా, అతని భార్య ఇంటి సమీపంలోని బంధువుల ఇంటికి విందుకు వెళ్ళింది. విందు ముగించుకొని ఇంటికి వెళ్లిన ఆమె తలుపులు ఎంత తోసిన రాకపోవడంతో భయాందోళనకు గురై అరుపులు వేసింది. తలుపులకు లోపటి నుంచి గడి పెట్టుకున్న దొంగలు ఈమె అరుపులకు ఒక్కసారిగా బయటకు వచ్చి ద్విచక్ర వాహనంపై ఉడాయించారు. వరుస ఘటనలు చోటు చేసుకోవడంతో గ్రామంలోని ప్రజలే కాకుండా మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. స్థానిక ఎస్ఐ మహిపాల్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని పాంబండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి బుధవారం శివంపేటలో మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంపై విసుగు చెంది ఆ పార్టీకి చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నాంన్నారు. వచ్చే ఎన్నికల్లో దేశంలో ,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో నర్సాపూర్ నియోజకవర్గం పై కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలప్రధాన కార్యదర్శి అశోక్, పీసీసీ కార్యదర్శి రాములు, బీసీ సెల్ మండల అధ్యక్షులు కృష్ణ యాదవ్, వికలాంగుల సంఘం మండల అధ్యక్షులు మైసయ్య యాదవ్, నాయకులు రాజేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ ఓ వరం

- మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి ఓ వరం లాంటిదని మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డి అన్నారు. శివంపేట మండల పరిధిలోని గంగాయిపల్లి గ్రామానికి చెందిన టి శోభకు సీఎం సహాయ నిధి కింద మంజూరైన లక్ష రూపాయల చెక్కును బుధవారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ ఆస్పత్రులలో చికిత్స పొందుతున్న పేద, మధ్య, తరగతి ప్రజలకు సీఎం సహాయనిధి భరోసానిస్తుందని అన్నారు. అదేవిధంగా రెడ్డిపల్లి గ్రామానికి చెందిన నారాయణకు మంజూరైన రూ. 12 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-మెదక్ టౌన్

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మెదక్ పట్టణంలోని సాయి నగర్ కాలనీలో మణికంఠ గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడిని ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, స్థానిక కౌన్సిలర్ సంయుద్దీన్, రాజు, గణేష్ మండలి సభ్యులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలి







నవతెలంగాణ-మెదక్

గత 18 సంవత్సరాలుగా కనీస వేతనం లేకుండా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫిక్స్ వేతనం నిర్ణయించి, అమలు చేయాలని సీఐటీయూ మెదక్ జిల్లా కార్యదర్శి బి. బస్వారాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మెదక్ పట్టణంలోని అర్బన్ సెంటర్ వద్ద కొనసాగిన నిరసనలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ఆశా వర్కర్లు పారితోషికాలు కాకుండా ఫిక్స్ జీతం నిర్ణయించి అమలు చేయాలన్నారు. అనేక సంవత్సరాలుగా పోరాడుతున్నా.. రాష్ట్ర ప్రభుత్వం ఫిక్స్ జీతం ఇవ్వకుండా పారితోషికాలు కేవలం రూ. 9,750/-లు మాత్రమే కొద్దిమందికే పనిని బట్టి ఇస్తూ, ఆశాలతో చాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. పెరుగుతున్న నిత్యవసర ధరల నేపథ్యంలో వచ్చే పారితోషికాలు సరిపోక ఆశా వర్కర్లు ఆర్థిక ఇబ్బందులకు పడుతున్నట్లు తెలిపారు. ఆశాలకు పారితోషికాలను రూ.18 లకు పెంచి ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశాలకు పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, ప్రమాద బీమా సౌకర్యం రూ. 5 లక్షలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటిని వర్తింపచేయాలన్నారు. ఏఎన్ఎం, జిఎన్ఎం పోస్టుల్లో ఆశాలకు ప్రమోషన్ సౌకర్యం, వెయిటేజీ మార్కులు నిర్ణయం చేయాలని, మట్టి ఖర్చులు రూ.50 వేలు చెల్లించాలని, పారితోషికం లేని అదనపు పనులు ఆశాలతో చేయించకూడదని, టిబి, స్పూటమ్ డబ్బాలను ఆశాలతో మోపించే పనిని రద్దు చేయాలని, టిబి లెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, లెప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించాలని, వాలంటీర్లను ఏర్పాటు చేయాలన్నారు. పని భారం తగ్గించి, జాబ్ చార్టను విడుదల చేయాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని లేనియెడల సమ్మెను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి సావిత్రి, నాయకులు స్వప్న, రాణి, పద్మ మరియు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రేగోడు

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డు కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి సర్దార్ , ఉమ్మడి మెదక్ జిల్లా సిఐటియు మాజీ ప్రధాన కార్యదర్శి ఏ మల్లేశంలు డిమాండ్ చేశారు. బుధవారం ఆశా వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మెకు వారు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు రూ.18 వేలు ఫిక్స్‌డు వేతనం చెల్లించాలన్నారు. అదేవిధంగా ఈఎస్ఐ, పిఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించి, హెల్త్ కార్డులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రమైన శివంపేటలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రం ముందు ఆశ వర్కర్లు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆశ వర్కర్లు 18 సంవత్సరాల నుంచి గ్రామాలలో వైద్య సేవలు అందిస్తున్నప్పటికీ ప్రభుత్వం వారిని పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. గ్రామాలలో కరోనాను నియంత్రించడంలో ఆశ వర్కర్ల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆశ వర్కర్లకు నెలకు రూ.18 వేల పారితోషకాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు రేణుక, గోపమ్మ, సబిత, శ్యామల, స్వరూప, పద్మ ,మంజుల, మమత, స్వప్న, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

పవర్ కోసమే వస్తుండ్రు

- కొత్త వ్యక్తులకు టిక్కెట్ ఇస్తే ఊరుకునేది లేదు
- కష్టపడిన వాళ్ళకే కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వాలి
- హైకమాండ్ మోసం చేయదని విశ్వసిస్తున్నాం
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కంటారెడ్డి తిరుపతిరెడ్డి



నవతెలంగాణ-మెదక్

అధికార బీఆర్ఎస్ పార్టీలో ఇంతకాలం పవర్‌లో ఉన్న వాళ్ళే అక్కడ ఇముడలేక మళ్లీ పవర్ కోసం కాంగ్రెస్‌లోకి వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంటారెడ్డి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి మామిళ్ల ఆంజనేయులు పేర్కొన్నారు. బుధవారం మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పరిస్థితులపై సోషల్ మీడియా, పత్రికలో వస్తున్న వార్తలపై కాంగ్రెస్ నేతలు అయోమయానికి గురవుతూ సంక్షోభంలో ఉన్నారని తెలిపారు. ఏఐసిసి నుంచి అప్రువల్ వస్తేనే నమ్మాల్సిన అవసరం ఉంటుందని, అంత వరకు అపోహలను నమ్మొద్దని కోరారు. తెలంగాణా ఉద్యమ సమయంలో కాంగ్రెస్ కండువాలు వేసుకోవడానికి భయపడిన పరిస్థితులు ఉండేవన్నారు. అలాంటి పరిస్థితుల్లో సిద్ధాంత పరమైన అంశాలతో 2014 నుంచి కాంగ్రెస్ పార్టీని కాపాడుతూ పనిచేశామన్నారు. వెంట నడిచిన ప్రతీ కార్యకర్తకు రుణ పడి ఉంటామని, కొత్త వారికి టిక్కెట్ ఇస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. టిక్కెట్ అనుకూలంగా రాని పక్షంలో కార్యకర్తల నిర్ణయం మేరకు ఆలోచిస్తామని అల్టిమేటం జారీ చేశారు. ఈ సమావేశంలో నాయకులు మహేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శంకర్, ఆంజనేయులు, మన్సూర్ తదితరులు ఉన్నారు

మెదక్ రైల్వే స్టేషన్‌పై ఉన్న ఉర్దూ సైన్ బోర్డును తిరిగి పెట్టించాలి

- ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమూద్ ఇంతియాజుద్దీన్



నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ రైల్వే స్టేషన్‌పై ఉన్న ఉర్దూ సైన్ బోర్డును తిరిగి పెట్టించాలని ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమూద్ ఇంతియాజుద్దీన్ కోరారు. ఈ మేరకు బుధవారం మెదక్ రైల్వే స్టేషన్ మాస్టర్ పద్మారావుకు తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ మెదక్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ ఇంతియాజుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ యూసుఫ్ అలీ రైల్వే స్టేషన్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. గత సంవత్సరం ఇలాగే ఉర్దూ బోర్డు తీసివేయడంపై కలవడం జరిగిందని తెలిపారు. అప్పట్లో పద్మారావు రైల్వే అధికారులకు సమాచారం ఇచ్చి ఉర్దూ బోర్డును యధా విధిగా సమకూర్చారని తెలిపారు. తిరిగి సరిగ్గా సంవత్సరం తర్వాత ఇప్పుడు మెదక్ ఉర్దూ సైన్ బోర్డు మాయమైన దృష్ట్యా వినతిపత్రాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ మాస్టర్ పద్మారావు ఉన్నతాధికారులతో మాట్లాడి ఉర్దూ సైన్ బోర్డు పెట్టిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

విద్యా రంగానికి ప్రాధాన్యత



నవతెలంగాణ-మెదక్

రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూ వివిధ పథకాలను ప్రవేశ పడుతుందని ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెదక్ ఉర్దూ, తెలుగు మీడియం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కష్టంగా కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత స్థాయికి ఎదగవచ్చన్నారు. మారుమూల ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత చదువులు అందించే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. ఉర్దూ, తెలుగు మీడియం ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన 42 మంది విద్యార్థులకు బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ గౌడ్, ఇన్చార్జి ప్రిన్సిపాల్ మధుసూదన్ రావు, అధ్యాపకులు శేఖర్, మల్లయ్య, వెంకటేశం, ఉస్మాన్, శ్రీనివాస్, అశోక్, కవిత, హైమద్ భాషా తదితరులు ఉన్నారు.

విఘ్నేశ్వరుడి సేవలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి



నవతెలంగాణ-మెదక్

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మెదక్ పట్టణంలోని పంచముఖి గణేష్ మండలి వద్ద బుధవారం మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మిశారద ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాన న్యాయమూర్తికి నిర్వాహకులు బుర్ల సచిన్ స్వాగతం పలుకాగా, ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు వితరణ అందజేసిన తరువాత శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువ న్యాయవాది ప్రశాంత్ తదితరులున్నారు.

నవతెలంగాణ
మనుసు తెలుగు దినపత్రిక
4
సిద్దిపేట
గురువారం | 28 సెప్టెంబరు 2023 | www.navatelangana.com

ఆశాలకు ఈఎస్ఐ, పీఎఫ్‌తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలి

- ఆశా వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రవీణ



నవతెలంగాణ-తొగుట

ఆశాలకు ఈఎస్ఐ, పీఎఫ్‌తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశా వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రవీణ అన్నారు. బుధవారం తొగుట తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆశాలు చేస్తున్న సమ్మె 3వ రోజుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశలపై ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణి ప్రవర్తిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆశాలపై రోజురోజుకు పని భారం పెంచుతుందని ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వడం లేదన్నారు. ప్రస్తుతం ఉన్న విధానంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ.18 వేలు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్వేతా, లావణ్య, కవిత, నవీన, వినోద, స్వరూప, పుష్పలత తదితరులు ఉన్నారు.

పోషణ్ మాసంపై మహిళలకు అవగాహన



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని లద్నూర్ గ్రామంలో పోషణ్ అభియాన్ పోషన్ మాసంపై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ శారద మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చిరుధాన్యాలు అత్యధికంగా తీసుకోవాలన్నారు. మహిళలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని గర్భిణి స్త్రీలు ఎక్కువ అవసరాలు తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జీడికంటి సుదర్శన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆరే లక్ష్మీనర్సాయ్య, డాక్టర్లు, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను నివారించి పర్యావరణం కాపాడుదాం



నవతెలంగాణ-నంగునూరు

ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి పర్యావరణాన్ని కాపాడుకుందామని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో మంత్రి తన్నీరు హరీష్ రావు ఆదేశాల మేరకు ఉపాధి కూలీలకు జ్యూట్ బ్యాగులు, స్టీల్ క్యారేజ్ డబ్బా, స్టీల్ వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీటీసీ బెదురు తిరుపతి, సోసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్, నాయకులు డాకూరి భాస్కర్ రెడ్డి,సంగు పురేందర్, వార్డు సభ్యులు,మార్కెట్ ,సోసైటి మాజీ డైరెక్టర్లు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



నవతెలంగాణ-మర్కుక్

ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరు తీసుకోవాలని డీఆర్డీవో ఏపిడి కౌసల్యాదేవి, ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పిటిసి యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్ బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, సిడిపిఓ వెంకట రాజమ్మలు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన మర్కుక్‌లోని రైతు వేదికలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డలు సురక్షితంగా ఉంటారని రాబోయే తరం ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కావాలంటే గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు ఎల్లప్పుడూ వైద్యుల సూచనల మేరకు ఆరోగ్య ఆహార నియమాలను పాటించాలన్నారు. గర్భిణీలు అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకుంటూ పండంటి బిడ్డకు జన్మనివ్వాలని సూచించారు. అలాగే గర్భిణీ మహిళలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించి పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్, సూపర్వైజర్ దెబోర రాణి, వైద్య సిబ్బంది దీపా, ఎవో నాగేందర్ రెడ్డి, డీటీ బాగ్యరేఖ, సర్పంచులు భాగ్య బిక్షపతి, గాయత్రి బాల నర్సయ్య ,పుట్ట మంజుల నర్సింలు ,అశోక్ ,ప్రవీణ్ ,ఎంపీటీసీలు కృష్ణ యాదవ్, చైతన్య శంకర్ రెడ్డి, ధనలక్ష్మి కృష్ణ ,ఉప సర్పంచ్ ఆంజనేయులు ,గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబు యాదవ్ ,బీఆర్ఎస్ నాయకులు సాయిని మహేష్ ,వనం సంతోష్ ,ఏఈఓలు అశ్విని ,రజినీకాంత్, విష్ణు, అయా గ్రామాల అంగన్వాడి టీచర్లు ఆయాలు తదితరులున్నారు

బాధితులకు చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-మర్కుక్

అకాల వర్షాలకు ఇండ్లు కూలిపోయిన బాధితులకు ప్రభుత్వం అందించిన నష్టం పరిహారాన్ని ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పిటిసి యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కరుణాకర్ రెడ్డిలు అందజేశారు. వర్షాల కారణంగా మార్క్యాక్ 07, వర్దరాజ్‌పూర్ 09, అంగడికిష్టాపూర్ 01, శివారు వెంకటపూర్ 02, చేబర్తి 03, యూసుఫ్‌ఖాన్‌పల్లి 02, కూలిపోయిన 24 మందికిగాను మర్క్యాక్ 07, వర్దరాజ్‌పూర్ 09,అంగడికిష్టాపూర్ 01,శివారు వెంకటపూర్ 02,చేబర్తి 03,యూసుఫ్‌ఖాన్‌పల్లి 02, మొత్తం 24 మంది బాధితులకుగాను రూ.76,800ల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో డీటీ బాగ్యరేఖ, సర్పంచులు ప్రవీణ్, అచ్చంగారి భాస్కర్, బాగ్య బిక్షపతి, గాయత్రి బాల నర్సయ్య, పుట్ట మంజుల నర్సింలు, అశోక్, ప్రవీణ్, ఎంపీటీసీలు కృష్ణ యాదవ్, ఉప సర్పంచ్ ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు సాయిని మహేష్, వనం సంతోష్ ,తదితరులున్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షులుగా సాంబయ్య




నవతెలంగాణ-జగదేవపూర్

సిద్దిపేట జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్‌ల నాయకులు దువ్వల యాదగిరి ఆధ్వర్యంలో జగదేపూర్ మండలంలో ఫీల్డ్ అసిస్టెంట్ల నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ముదురకొల సాంబయ్య, ఉపాధ్యక్షులుగా రెడ్డమైన రాజు, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ, కోశాధికారిగా లక్ష్మణ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు శివయ్య, చాంద్ పాషా, కనకరాజు, బాబు, గౌస్, బిక్షపతి అనిత, పార్వతి, నరసింహారెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు. అధ్యక్షులుగా ఎన్నికైన సాంబయ్య మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూ సమస్యలను పరిష్కరించుకుంటామని తెలియజేశారు. అనంతరం అధ్యక్షులు ఎన్నికైన సాంబయ్యను ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

ఆశాల సమ్మెకు ఐద్వా మద్దతు

- ఆశాలతో ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయిస్తున్రు
- పని భారం మోపడమే తప్పా వేతనాలు పెంచడం లేదు
- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సింగిరెడ్డి నవీన



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్లు చేస్తున్న సమ్మె బుధవారంతో మూడు రోజులకు చేరింది. వీరి సమ్మెకు "అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం" (ఐద్వా) సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు సింగిరెడ్డి నవీన మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమ్మె న్యాయమైనదని, తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు 28 వేల మంది మహిళలు బడుగు, బహీనవర్గాలకు చెందిన ఆశ వర్కర్లు పనిచేస్తున్నారని తెలిపారు. నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లు ప్రభుత్వానికి, ప్రజల మధ్య కీలకపాత్ర పోషిస్తున్నారని గుర్తు చేశారు. ఇన్ని పనులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్లతో ఈ ప్రభుత్వాలు వెట్టి చాకిరి చేయించుకుంటుందని విమర్శించారు. ఆశ వర్కర్లకు అనేక రకాల పని భారాలు పెరిగాయే తప్పా వేతనాలు మాత్రం పెంచడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనంగా రూ.18 వేలు ఇవ్వాలని, అలాగే వారికి పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించి హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పారితోషకాలు లేని అదనపు పనులను ఆశాలతో చేయించకూడదని, 32 రకాల రిజిస్టర్లను ప్రభుత్వమే ప్రింట్ చేసి అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆశాల సమస్యల్ని పరిష్కరించాలని అప్పటి వరకు సమ్మెను కొనసాగించాలని ఈ సమ్మెకు ఐద్వా సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్, సాజిద్, శ్యామల, భాగ్యలక్ష్మి, వసుంధర, శారద, సంతోష, శోభ, అనిత, లత, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఇచ్చిన హామీ అమలు ఎక్కడ?

- ఐదువేల మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సంగతి ఏమిటి ?
- 7 300 మంది పేదలు పెట్టుకున్న దరఖాస్తులు
- వడపోతలో 3500 మంది గుర్తింపు
- 1250 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారు.
- డ్రా పద్ధతిలో 1100 మందినీ గుర్తించారు.
- నిర్మాణం జరిగిన 1250 డబుల్ బెడ్ రూమ్‌లో నిర్వాసితుల నివాసం









నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఇళ్లలేని వారంటూ ఉండకూడదు అని తొమ్మిదేళ్ల క్రితం సీఎం కేసీఆర్ గజ్వేల్ బహిరంగ సభలో చెప్పిన మాటలు నీటి మూటలుగానే మిగిలాయి. ఇళ్లలేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందని ద్రాక్షే అయాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పన మాటలే ఆచరణకు నోచుకోలేదు. గజ్వేల్ మున్సిపల్ పరిధిలో ని సంగాపూర్ లో నిర్మించిన 1250 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉన్నప్పటికీ అందులో మల్లన్న సాగర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన వారు నివాసం ఉంటున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మల్లన్న సాగర్ కాలనీ వారు ఉండడంతో ఏ ఒక్క పేదకు ఇంత వరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దక్కలేదు..

గజ్వేల్ లో 5 వేల ఇండ్లు నిర్మించి ఇస్తానని సీఎం కేసీఆర్ చెప్పిన మాటలకు విలువ లేకుండా పోతుందనే విమర్శ ఉంది. ఇళ్లలేని పేదలు 7300 మంది డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోగా అధికారులు ఇంటింటి సర్వే చేసి 3500 మందిని గుర్తించారు. అందులో సగం మాత్రమే మున్సిపల్ పరిధిలోని సంగాపూర్ లో 1250 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారు.. ఇందులో ఇటీవల డ్రా పద్దతిలో 11 వందల మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించినప్పటికీ వారికి కూడా ఇంకా అందజేయలేదు. ఇందులో మరో 150 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కోట మైసమ్మ రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన వారికి అందజేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దక్కని వారు 1500 మంది ఉండగా, దరఖాస్తు చేసుకున్న వారు మరో 4000 మంది పైగా ఉన్నారు.. వీరందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలలన్నా 120 గజాల స్థలం ఇవ్వాలన్నా 20 ఎకరాల స్థలం కావాలని అధికారులు అంచనా వేస్తున్నారు.

మున్సిపల్ పరిధిలో అనేక ప్రభుత్వ భూములున్నందునద అందులో 20 ఎకరాల వరకు సేకరించి పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని కోరుతున్నారు. పట్టాలిచ్చి మూడు లక్షల గృహలక్ష్మీ పథకంలో మంజూరు చేయాలని కోరుతున్నారు.ఇళ్లు రాని పేదలు ఏడు సంవత్సరాలుగా ఆర్డీవో , మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరగడంతోపాటు ధర్నాలు రాస్తారోకోలు, వినతిపత్రాలు ఇస్తునే ఉన్నారు. మంత్రి హరీష్ రావు, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, , గజ్వేల్ స్పెషల్ అధికారి ముత్యం రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యను వెంటనే పరిష్కరించాలని పేదలు కోరుతున్నారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే ఉద్యమాన్ని మరింతగా చేస్తామని డబుల్ బెడ్ రూమ్ సాధన సమితి సభ్యులు అన్నారు. రెండు నెలలుగా పేదలు చేస్తున్న ఉద్యమానికి సాధన సమితి సంఘీభావం ప్రకటించారు. ప్రభుత్వం దిగి రాకపోతే ఇప్పటివరకు ప్రభుత్వం గజ్వేల్ పట్టణంలో సేకరించిన భూమిలో గుడిసెలు వేసుకుంటామని లబ్ధిదారులు తెలిపారు.

పూర్తిస్థాయి ప్యాకేజీ వచ్చిన తర్వాత ఖాళీ చేస్తాం. మల్లన్న సాగర్ నిర్వాసితులు.

గజ్వేల్ పట్టణంలో ని సంగాపూర్ లో నిర్మించిన 2016 లో 1250 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించినప్పటికీ అందులో మల్లన్న సాగర్ నిర్వాసితులను అధికారులను నివాసం ఉంచారు. ప్రస్తుతం వారి ప్లాట్లు కేటాయించినప్పటికీ కాళీ చేయడం లేదు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు కింద గ్రామాలను, భూములను కోల్పోయినట్లు అయినా ప్రభుత్వం ప్యాకేజీ ఇవ్వలేక పోతుంది. ఇటీవల ఆర్డిఓ కార్యాలయం ముట్టడించారు. తమకు రావలసిన ప్యాకేజీ ఇచ్చినప్పుడే ఇండ్లు ఖాళీ చేస్తామన్నారు.

30 ఏళ్లుగా అద్దె ఇంటిలో ఉంటున్నం. మహేందర్, నిరుపేద

గజ్వేల్ పట్టణంలో 30 ఏళ్లుగా అద్దె ఇంటిలోనే ఉంటున్నాం. నలుగురు బిడ్డలు ఉన్నారు. నెలకు రూ. వేలు ఇంటి అద్దె చెల్లిస్తున్నాను. గజ్వేల్ పట్టణంలో చిరు వ్యాపారం చేసుకుంటూ కుటుంబాలు పోషించుకుంటున్నాం. ప్రభుత్వం కనీసం డబుల్ బెడ్ రూమ్ ఇవ్వటం లేదు. 120 గజాల స్థలం ఇవ్వండి. ప్రభుత్వ స్కీమును అమలు చేయండి.

నా బతుకే అద్దె బతుకు. చల్ల లక్ష్మి

నా బతుకంతా అద్ద బతికే, 25 సంవత్సరాల పైగా గజ్వేల్ లోనే అద్దె ఉంటున్నాం. ఇళ్ల స్థలాల కోసం 20 సార్లకు పైగా వినతిపత్రం అందించాం. కానీ డబుల్ బెడ్ రూమ్ కానీ స్థలం గాని ఇవ్వలేదు. బతుకంతా అద్దె రూములో ఉంటున్న. సర్కారు 120 గజాల స్థలం ఇవ్వాలి.

భూమి కొనుగోలు చేసి పేదలకు ఇవ్వండి... సీపీఐఎం నాయకులు ఎల్లయ్య

భూమి ప్రభుత్వానికి దొరకకపోతే ప్రైవేట్ భూమి కొనుగోలు చేసి పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ప్రభుత్వ స్కీమును అమలు చేయాలి. ముఖ్యమంత్రి కేసీఆర్ 5000 మంది పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తానని చెప్పారు. 9 సంవత్సరాలైనా గజ్వేల్ పట్టణంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందలేదు. 7300 మంది దరఖాస్తు చేసుకోగా అధికార బృందం సర్వే చేసి 3500 మందిని గుర్తించింది. అందులో 1100 మందికి డ్రా తీసింది. వెంటనే పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



















నవతెలంగాణ-బెజ్జంకి

తెలంగాణ విముక్తికి, సమసమాజ స్థాపనకు ఎనలేని కృషి చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని సర్పంచ్ ద్యావనపల్లి మంజుల కొనియాడారు. బుధవారం మండలంలోని అయా గ్రామాల గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి సర్పంచ్ ద్యావనపల్లి మంజుల, ఎంపీపీ నిర్మల పూలమాలలు వేసి నివాలర్పించారు. పంచాయితీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు గుభిరే మల్లేశం, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ములుగు

స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ యోధుడు శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ 108 వ జయంతి ఉత్సవాలను శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నామని విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.నీరజ ప్రభాకర్ తెలిపారు. బుధవారం విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. నీరజ ప్రభాకర్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ ఉపకులపతి నీరజా ప్రభాకర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ త్యాగనిరతిని, పోరాట పటిమను కొనియాడారు. సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీతో వారికున్న అనుబంధాన్ని గుర్తుచేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధికారులు ఏ బాగవాన్, కిరణ్ కుమార్, డాక్టర్ విజయ, డాక్టర్.. రాజశేకర్, డాక్టర్ నటరాజన్ సినివాసన్, నాగేశ్వరరెడ్డి, భోదన, భోధనేతర సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

స్వాతంత్ర్యసమరయోధుడు, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారుడు, మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ చూపిన బాటలో నడుద్దామని పద్మశాలి సమాజం అధ్యక్షుడు గాజుల తిరుపతి అన్నారు. బుధవారం లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని దుబ్బాక పురపాలిక కేంద్రంలోని పద్మశాలి భవన్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన జీవితాన్ని సమాజ సేవకే అంకితం చేశాడని, నేటి తరం నాయకులు, యువతరం లక్ష్మణ్ బాపూజీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. పద్మశాలి సమాజం సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు, పద్మశాలీలు అధిక సంఖ్యలో పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్ పర్సన్ మాట్లాడుతూ బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ బాటలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాంతం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పరితపించారని రాజనర్సు అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు సంతోష్ కుమార్, నాయకులు మల్లికార్జున్, శ్రీనివాస్, రవితేజ, శ్రీహరి, భాస్కర్, శ్రీనివాస్, రాజ్ కోటి, గణేష్, యాదగిరి, వెంకట్, స్వస్తిక్, రాము తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని మార్కండేయ, హనుమాన్ దేవాలయ ఆవరణలో ఆయన చిత్రపటానికి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆడెపు చంద్రయ్య పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు దూడెం వెంకటేశం, కార్యదర్శి మలిపెద్ది వెంకటేశం, కోశాధికారి నాగుల వెంకటేశం, యువజన సంఘం పట్టణ అధ్యక్షులు ఆడెపు మహేష్, కార్యదర్శి గోనె శివకుమార్, కోశాధికారి ఆడెపు శంకర్, నాగుల యశ్వంత్, కౌన్సిలర్ ఆడెపు నరేందర్, గోనెహరి,తౌట రవీందర్, గోనె నర్సింహులు, కుడిక్యాల నరేష్, గోనె లక్ష్మీనారాయణ, ఇప్పకాయల మల్లేశం, కే.నవీన్, బి.సంతోష్, ఇప్పకాయల రామచంద్రం,కే. వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో పోరాడి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లకావత్ మానస ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ జనగామ రవీందర్ రావు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

దుద్దెడ మార్కండేయ పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. సంఘ భవనంలో నిర్వహించిన వేడుకలలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాలకమండలి సభ్యులు పలువురు మాట్లాడుతూ ఆయన చేసిన ప్రజాసేవలను కొనియాడారు. తొలి,మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర అగ్ర పథాన నిలుస్తుందని కొనియాడారు. నేటితరం రాజకీయ నాయకులకు బాపూజీ త్యాగాలు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు బొజ్జ మహాదేవు, వద్లకొండ శ్రీనివాస్, వద్లకొండ శ్రీహరి, బొజ్జ చక్రధర్, చిలిగాని శ్రీనివాస్, చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు వద్లకొండ మల్లేశం, వద్లకొండ శ్రీనివాస్, సభ్యులు కొంక ప్రభాకర్, రామచంద్రం, లక్ష్మీనారాయణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి ఉత్సవాలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, మున్సిపల్ కమిషనర్ విద్యాధర, వైస్ చైర్మన్ జక్కియోద్దీన్, మార్కెట్ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, కౌన్సిలర్లు కో ఆప్షన్ నెంబర్లు పద్మశాలి సంఘ అధ్యక్షుడు తలకొక్కుల దుర్గాప్రసాద్, సంఘ నాయకులు కాముని మురళి, సురలింగం, తుమ్మ శ్రీనివాస్, గుండు లక్ష్మణ్, గాడిపల్లి శ్రీనివాస్ ఎడెల్లి శ్రీనివాస్, బాలచంద్రం, రాజారాం, గాడిపల్లి బలరాం, పేర్ల శ్రీనివాస్, పూల సత్యం గుజ్జ వెంకటేష్, రాజేశం, యూత్ నాయకులు తలకోక్కుల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రక్షణ సమితి ఆధ్వర్యంలో..

తెలంగాణ రక్షణ సమితి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సిలివేరు ఇంద్రగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కోసం తొలి, మలి దశ పోరాటంలో కీలక భూమిక పోషిస్తూ స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సమితి పార్టీ గజ్వేల్ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షేక్ అఖ్బర్,నాయకులు అజ్మీర్ కర్నాల్,బండారి కరుణాకర్,నరేందర్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

సబ్బు బిళ్లపై కొండా లక్ష్మణ్ చిత్రం

ఉద్యమ శిఖరం, స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి సందర్భంగా వినూతనంగా సబ్బుబిళ్ల మీద కొండా లక్ష్మణ్ చిత్రాన్ని చిత్రించి ఘన నివాళులు అర్పించారు పట్టణానికి చెందిన రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ తెలంగాణ విముక్తికి, ప్రత్యేక రాష్ట్ర సాధనకు కృషి చేసిన అలుపెరుగని పోరాట యోధుడు, ఉద్యమజీవి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. అతను కలలు కన్న ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలని కోరారు.ల

తెలంగాణ అకాంక్షను నెరవెర్చిన ఘనత కాంగ్రెస్‌దే

- పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక



నవతెలంగాణ-బెజ్జంకి

అమరుల త్యాగాలను,రాష్ట్ర ప్రజల తెలంగాణ అకాంక్షను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లాధ్యక్షుడు, మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జీ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని తలారివానిపల్లి గ్రామంలో కవ్వంపల్లి సత్యనారాయణ మండల నాయకులు, గ్రామస్తులతో కలిసి పార్టీ పతాకావిష్కరణ గావించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ చేసిన కృషి, ఇటీవల ప్రకటించిన ఆరు గ్యారెంటీలపై ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు. అనంతరం పలువురు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. నాయకులు ఒగ్గు దామోదర్, రత్నాకర్ రెడ్డి,రొడ్డ మల్లేశం,చెప్యాల శ్రీనివాస్,పులి కృష్ణ,చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,శ్రీకాంత్,బండిపెల్లి రాజు తదితరులు హజరయ్యారు.

వీరాపూర్ గ్రామస్తుల చేరికలు..

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరాపూర్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీ కండువాలు కప్పి సత్యనారాయణ ఆహ్వానించారు. అమరుల త్యాగాలను విస్మరించిన పార్టీ బీఆర్ఎస్ అని సత్యనారాయణ అసహనం వ్యక్తం చేశారు. యువత బలిదానాలను నివారించాలనే గొప్ప సంకల్పంతో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్రంలో బడుగుబలహీన వర్గాల ప్రజలు, అమరుల కుటుంబాలు అణచివేతకు గురయ్యాయన్నారు. రానున్న రోజుల్లో యువతకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని సత్యనారాయణ అన్నారు.

యువతకు ఉపాధి కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల శంకర్



నవతెలంగాణ-చేర్యాల

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల శంకర్ విమర్శించారు. చేర్యాల మండల కేంద్రంలోని సంఘం కార్యాలయంలో బుధవారం ఏఐవైఎఫ్ మహాసభ బొజ్జ బాలక్రిష్ణ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. మహాసభలో శంకర్ మాట్లాడుతూ గత ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి అమలు చేస్తామని, ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే హామీలను తుంగలో తొక్కారన్నారు. రానున్న ఎన్నికలలో నిరుద్యోగుల చేతిలో బీఆర్ఎస్ ప్రభుత్వం పతనం ఖాయమన్నారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, ఏఐవైఎఫ్ నాయకులు గూడెపు సుదర్శన్, కోడిపల్లి రాజు, గుజ్జుక రమేష్, తుమ్మల ప్రభాస్, బుద్ధిని వంశీ, గణేష్, రాజు, మల్లేష్, కనకయ్య, సిద్ధులు, కృష్ణ పాల్గొన్నారు.

ఏ పార్టీలో ఉన్నా కార్యకర్తలకు అందుబాటులో ఉంటా

ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



నవతెలంగాణ-గజ్వేల్

ఏ పార్టీలో ఉన్నా కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉంటానని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. బుధవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆయనను గజ్వేల్ సమీపంలో వ్యవసాయ క్షేత్రంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ఏ పార్టీలో ఉన్న ఆ పార్టీ కార్యకర్తలకు నాయకులకు భరోసాగా ఉంటానని ఆయన చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గం నాయకులతో సంబంధాలు ఉన్నాయని ఆయన గుర్తు చేసుకున్నారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతానని ఆయన చెప్పారు. మెదక్ శాసనసభ నుంచి తన తనయుడు పోటీ చేస్తారని, అదేవిధంగా మల్కాజిగిరి నుంచి తాను పోటీ చేస్తానని ఆయన గజ్వేల్ నేతలకు తెలిపారు. తామంతా గతంలో ఒకే పార్టీలో పని చేసే వారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, మల్లారెడ్డి, నక్క రాములు, వెంకటయ్య, సాజిత్, జాంగిర్, బాబా, శివారెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక చైతన్యానికి జర్నలిస్టులు వారధులుగా నిలవాలి

- ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట: సామాజిక అభివృద్ధిలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారికి బీఆర్ఎస్ ప్రభుత్వం అండ గా నిలుస్తుందని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొ న్నారు. ఇటీవల సిద్దిపేటలో జరిగిన టీయుడబ్ల్యూ జె ఎన్నికల్లో సీనియర్ జర్నలిస్టు అల్వాల కృష్ణగౌడ్ జిల్లా సహాయ కార్యదర్శిగా నియామకమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బుధవారం దుబ్బాక మండలం పోతరం గ్రామంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆయనకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని అభిప్రాయం వ్యక్తం చేశారు. నేడు తెలంగాణ అభివృద్ధిలో కృషి చేస్తున్నారన్నారని పేర్కొన్నారు. జర్నలిస్టుల అభ్యున్నతికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉల్లేగుల సాయికుమార్, జర్నలిస్టులు బల్ నర్సయ్య, జూపల్లి నర్సింలు, నాగార్జున, షఫీ, మహేష్, కర్ణకార్, మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చిలివేరి రాంరెడ్డి, మండల సర్పచుల పోరం అధ్యక్షుడు సిరినేని గోవర్దన్ రెడ్డి, వైస్ ఛైర్మన్ కంది రాంరెడ్డి పాల్గొన్నారు.

అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- కనీస వేతనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలు కల్పించాలి



నవతెలంగాణ-గజ్వేల్

అంగన్వాడీ టీచర్లు ఆయాలు అందరికి కనీస వేతనాలు ఈఎస్ఐపిఎఫ్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ గ్రాట్యూటి చట్టా లు అమలు చేయాలని అంగన్వాడీ టీచర్ యూనియన్ గజ్వేల్ నాయకురాలు విజయ అంజలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఐటీసీ కార్యాలయం ముందు ధర్నా చేసి బతుకమ్మ ఆడుతూ నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం 2018లో పెంచిన వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. అంగన్వాడీలకు పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని, డీఏ, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. స్వప్న, లక్ష్మి మీరాబాయి, మంజువాణి సుధారాణి శోభ నాగమణి ,పుష్ప ,మహేశ్వరి, జరీనా పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 18వ వార్డ్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో బుధవారంమున్సిపల్ చైర్మన్ నేతి చిన్నరాజమౌళి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు , అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుని కృపాకటాక్షాలు అందరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కబడి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్ సీ. సంతోష్, హౌసింగ్ బోర్డు కాలనీవాసులు జయరాం రెడ్డి లక్ష్మీనరసింహారెడ్డి, వాసు, ప్రమోద్, జయసింహారెడ్డి, భాస్కర్, సతీష్, చంటి, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు కొమురవెల్లి ప్రవీణ్, విష్ణు, బిక్షపతి, సంపత్, బాలేష్, నరేందర్, దయానంద్, కాలనీ యువనాయకులు, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- 28 నుంచి రాష్ట్ర వ్యాప్త సమ్మె
- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా పెంచిన వేతనాలు వెంటనే అమలు చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని రాజకీయ వేధింపులు అరికట్టాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబొయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన వేతనాలు అమలు చేయాలని కోరుతూ ఈనెల 28 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం ప్రస్తుతం కేవలం వేయి రూపాయలు ఇచ్చి పని చేయించుకుంటుందని, ఆ వేతనాలు కూడా మూడు నెలల నుంచి ఇవ్వడం లేదన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులు అప్పుల పాలవుతున్నారన్నారు. మెను చార్జీలు పెంచాలని, గుడ్లకు ధర పెంచాలని మధ్యాహ్న భోజన కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆరోగ్య భీమా సౌకర్యం కాటన్ యూనిఫామ్ ఇవ్వాలని, బ్యాంకు ద్వారా రుణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. భాషయ్య, లక్ష్మీ, శ్యామల, అమృత కళ్యాణి, రమ తదితరులున్నారు.

అయ్యప్ప నగర్‌లో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు



నవతెలంగాణ- గజ్వేల్: గజ్వేల్‌లోని అయ్యప్ప నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం నిర్వహించారు. మహిళల ఆధ్వర్యంలో దాదాపు 56 రకాల పిండి వంటలు భక్తితో సమర్పించి వినాయకుణ్ణి పూజించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సారథి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్తా మాట్లాడుతూ అయ్యప్ప నగర్ కాలనీలో గణపతికి మహా నివేదన చెప్పన్ బోగ్ దాదాపు 56 రకాల పిండి వంటలు లంబోదరునికి సమర్పించిన మహిళా మణులు ధన్యులన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప కాలనీ వినాయక ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు ఖాళీ ప్రసాద్, అధ్యక్షులు మోతే వీరారెడ్డి, గుజ్జేటి రామచంద్రం మాందాల తిరుపతిరెడ్డి, బండ్ల స్వామి, ఒగ్గు మల్లేశం, అంజిరెడ్డి, గోపాల్ రెడ్డి, నారాయణరెడ్డి, శివ కుమార్ చారి, పెద్ది ప్రభాకర్ రెడ్డి, మల్లేశం, రాజులు, జీవన్ రెడ్డి తేజ కిరణ్ సాయికిరణ్,మహిళలు చిన్నారులు పాల్గొన్నారు

ఎల్లమ్మ ఆలయంలో వరల్డ్ టూరిజం డే



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

వరల్డ్ టూరిజం డే పురస్కరించుకొని హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ ఆలయం వద్ద బుధవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించినట్లు మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న తెలిపారు. ఎల్లమ్మ ఆలయానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఎక్కువగా వస్తాంన్నారు. హుస్నాబాద్ పట్టణానికి వచ్చే భక్తులందరూ ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని, దానికి బదులు హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకును వాడాలని, టెంపుల్ ఆవరణలో భక్తులు ఇష్టం వచ్చినట్లు చెత్త వేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అనిత రెడ్డి , కమిషనర్ రాజశేఖర్, కౌన్సిలర్స్ పున్న లావణ్య సది , భాగ్య రెడ్డి , మ్యాదరబోయిన శ్రీనివాస్ ,కో ఆప్షన్ మెంబర్ శంకర్ , ఎల్లమ్మ టెంపుల్ చైర్మన్ పూదరి లక్ష్మీనారాయణ, డైరెక్టర్ చంద్రమౌళి, శ్రీనివాస్ సమ్మయ్య, జూనియర్ అసిస్టెంట్ నీల కుమారస్వామి, శానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం పాల్గొన్నారు.

తెలంగాణ కోసం పరితపించిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ

- బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే తూప్రాన్ అన్ని రంగాల్లో అభివృద్ధి
- కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

తెలంగాణ రాష్ట్రం సాధిస్తేనే ప్రజలు బాగుపడతారని ఆలోచనతో మంత్రి పదవిని కూడా త్యజించిన గొప్ప మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు పేర్కొన్నారు. బుధవారం తూప్రాన్ మనోహరాబాద్ మండలాల్లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. మనోహరాబాద్‌లో నూతనంగా నిర్మించిన పీహెచ్సీ భవనాన్ని ప్రారంభించిన అనంతరం రావెల్లిలో యాదవ సంఘం భవనాన్ని, తూప్రాన్ డివైడర్‌పై ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం, కవయిత్రి మొల్ల విగ్రహాలను ప్రారంభించారు. అనంతరం తూప్రాన్ చెరువు కట్టపై గల ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన అనంతరం తూప్రాన్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాకముందు తూప్రాన్ పరిస్థితి వచ్చిన తర్వాత తూప్రాన్ పరిస్థితి చూడాలన్నారు. తూప్రాన్ పెద్ద చెరువులో గతంలో ముళ్ళపొదలతో నడవలేని పరిస్థితి ఉండేదని ఇప్పుడు అత్యద్భుతంగా సుందరంగా తయారు చేసినట్టు తెలిపారు. అలాగే ప్రజల కోరిక మేరకు చెరువుల విహారం కోసం బోట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గతంలో 50 కోట్ల నిధులతో పనులు జరిగాయని తిరిగి మరో 25 కోట్లను మంజూరు చేసి తూప్రాన్‌ను సుందరంగా తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఇంత అద్భుతంగా తయారు చేస్తున్న తూప్రాన్‌ను చూసి కాంగ్రెస్ నాయకులు షబ్బీర్ అలీ ఏం అభివృద్ధి జరిగిందని అనడం సరైంది కాదన్నారు. ఆయనకు అభివృద్ధి కనపడడం లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో తాగునీటి కోసం మహిళలు రోడ్డుకు వచ్చేవారని ఎన్నో ఇబ్బందులు పడేవారున్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్ల నీటిని అందించిన మహిళల కష్టాలు తీర్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. కాంగ్రెస్ హయాంలో తూప్రాన్‌లోని ఆసుపత్రిలో పందికొక్కులు మాత్రమే ఉండేవని అలాంటి ఆసుపత్రిని ముఖ్యమంత్రి కేసీఆర్ 50 పడకల ఆసుపత్రిగా మార్చి మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నట్టు పేర్కొన్నారు. ఇప్పుడు 70% ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే డెలివరీ జరుగుతుండగా ప్రైవేట్ ఆస్పత్రిలో కేవలం 30 శాతం మాత్రమే జరుగుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ కాగానే కెసిఆర్ కిట్లను అందిస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ వారికి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని కేవలం తిట్లకే పరిమితమయ్యారని తిట్లు తిట్టే కాంగ్రెస్ కావాలా



లేదా కిట్లు ఇచ్చే బీఆర్ఎస్ కావాలా తెలుసుకోవాలన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టుతో సాగునీటితో రాష్ట్రం సస్యశ్యామలంగా మారిందని ఎండాకాలంలో కూడా వాగులలో చెరువులలో నీరు పారుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. జడ్పీ చైర్ పర్సన్ రేఖల హేమలత శేఖర్ గౌడ్ ,జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, గడ ప్రత్యేక అధికారి ముత్యం రెడ్డి తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మాజీ ఫుడ్ చైర్మన్ గంగ మల్ల ఎలక్షన్ రెడ్డి, తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్, ఉమ్మడి మండలాల పిఏసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, అడిషనల్ కలెక్టర్ రమేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వెంకటరెడ్డి, ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్ రెడ్డి, రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు భాషా బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్ రెడ్డి, పురం మహేశ్వర ముదిరాజ్ లతోపాటు ఇరు మండలాల తాసిల్దార్లు పార్టీ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మెదక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఖోఖో క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ ఎమ్మెల్యే విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువు విజ్ఞానాన్ని పెంచితే.. క్రీడల వల్ల శారీరక శ్రమతో పాటు ఆరోగ్యంగా ఉంటామన్నారు. తనకు క్రీడలంటే ఇష్టమని, ఇంటర్ వరకు స్కిప్పింగ్ క్రీడాకారునిగా రాణించినట్లు చెప్పారు. క్రీడలు మనో ఉల్లాసం కలిగిస్తాయని, క్రీడల పట్ల ప్రతి ఒక్కరు ఆసక్తి చూపాలన్నారు. ఓటమి విజయానికి నాందని, ఓడిపోయామని బాధపడకుండా ముందుకు వెళ్తే గెలుపు సొంతమవుతుందని సూచించారు. జడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్య రెడ్డి, బీఆర్ఎస్ పట్టన అధ్యక్షులు గంగాధర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రావు పితఃటిలు పాల్గొన్నారు.



జూనియర్ కళాశాలలో క్రీడా పరికరాల పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు బుధవారం అక్కెనపల్లి, సిద్దన్నపేట ఎంపీటీసీ బెదురు తిరుపతి క్రీడా పరికరాలు పంపిణీ చేశారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సిద్దిపేటలో నిర్వహిస్తున్న పోటీలలో పాల్గొనేందుకు అవసరమయ్యే క్రీడా సామగ్రి, వాలీ బాల్స్, టెన్నికాయిట్స్, షటిల్ బ్యాట్స్ అందించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కిషన్, స్పోర్ట్స్ ఇంచార్జి భరత్ రాజ్, అధ్యాపక బృందం జ్యోతి, భీమ్ రావు, స్వామి, కవిత, మల్లన్న, శ్రీలత, విద్యార్థులు పాల్గొని క్రీడా సామగ్రి అందించిన తిరుపతికి ధన్యవాదాలు తెలిపారు.

ప్లాస్టిక్ వస్తువుల వినియోగం ప్రమాదకరం..

- స్వచ్ఛత హి సేవలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్



నవతెలంగాణ-బెజ్జంకి

ప్లాస్టిక్ వస్తువుల వినియోగించడం పర్యావ రణంతో పాటు జీవరాశులకు ప్రమాదకరమని ప్రధానోపాధ్యాయుడు వడ్లకొండ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ వస్తువుల వినియోగం వల్ల సంభవించే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నేటి రోజుల్లో ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల్ల పర్యావరణానికి ముప్పుతో పాటు జీవులకు ప్రాణహాని నెలకొందని, బట్ట సంచుల వినియోగించడం శ్రేయష్కరమన్నారు. ఉప సర్పంచ్ సుధీర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజేందర్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

స్ఫూర్తిగా నిలుస్తున్న వారిని సన్మానించిన రామకోటి సంస్థ



నవతెలంగాణ-గజ్వేల్

గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం మట్టి గణపతిని ప్రతిష్ఠించిన యువజన సంఘాలు స్ఫూర్తి ప్రధాతగా నిలుస్తున్నారు. గజ్వేల్ మండలం జాలిగామ గ్రామానికి చెందిన కుమ్మరి సంతోష్ యువజన సంఘం వారిని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ సీతారాముల చిత్ర పటంతో ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు రామకోటి రామరాజు మాట్లాడుతూ మట్టి గణపతినే ప్రతిష్టిస్తున్న ఇలాంటి యువకులు అందరికి ఆదర్శమన్నారు. ప్రతి ఒక్కరూ కూడా మట్టి గణపతినే వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంతోష్, ఆనంద్, శ్రీహరి, అశోక్, గణేష్, భాస్కర్, నాగేష్ పంజాల అశోక్, రాజు, సామాజిక కార్యకర్త సాధిక్ పాషా పాల్గొన్నారు.

గణేషుని దర్శించుకుని పూజలు నిర్వహించిన ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని దామరకుంట గ్రామంలోని వీర గణపతి యూత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని మర్కుక్ ఎంపీపీ పాండుగౌడ్, జడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డిలు బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీటీసి కృష్ణ యాదవ్, సర్పంచ్ గాయిత్రి బాలనర్సయ్య,ఉప సర్పంచ్ ఆంజనేయులు ,బీఆర్ఎస్ నాయకులు సాయిని మహేష్ ,వనం సంతోష్ ,వెంకటేష్,బాలచంద్రం,సాయి కుమార్ ,నరేష్ గౌడ్, రఫిక్, నవీన్ , సాగర్ ,రషీద్ ,తదితరులున్నారు.

రూ.29 వేలు పలికిన గణేశ్ లడ్డు

నవతెలంగాణ-బెజ్జంకి



నవరాత్రోత్సవాల్లో గణేశ్ లడ్డు నేడు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. బుధవారం మండల కేంద్రంలోని రైతు ఎండ్లబండి చౌరస్తాలో ఏర్పాటు చేసిన మండపంలో రూ.29 వేలకు ఈదులకంటి సంజీవ రెడ్డి, లక్మీపూర్ గ్రామంలోని బస్టాండ్ అవరణం వద్ద ఏర్పాటుచేసిన మండపంలోని లడ్డును స్థానిక బీఆర్ఎస్ నాయకుడు ముక్కీస అంజి రెడ్డి రూ.9001 వేలం ద్వార దక్కించుకున్నారు. గణేశ్ లడ్డుకు ఈ యేడు మండలంలో అత్యధిక ప్రాధాన్యత సంతరించుకోవడం విశేషం.లక్మీపూర్ గ్రామంలో ఎంపీటీసీ ముక్కీస పద్మ ముఖ్య అతిథిగా హాజరై లడ్డును,కలిశంను అందజేశారు.గ్రామ మహిళలు,నిర్వహాకులు పెద్ద సంఖ్యలో హజరయ్యారు.

వినాయక నిమజ్జనం చేసిన మున్సిపల్ చైర్మన్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ లో వినాయకుడిని ప్రతిష్టించి నవరాత్రులు ప్రత్యేక పూజలు చేసి బుధవారం మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న ఆంజనేయస్వామి దేవాలయం ముందు ఏర్పాటుచేసిన వినాయకుడిని ఎల్లమ్మ చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి ,మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న , ఐలేని శంకర్ రెడ్డి, కొమురెల్లి రవీందర్, గోపగోని, ఐలేని మాధవరెడ్డి వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్

నవ తెలంగాణ-ములుగు



మండల పరిధిలోని బైలంపూర్ గ్రామ పంచాయతీ సిబ్బంది చందు తండ్రి అనారోగ్యంతో మరణించాడు విషయం తెలుసుకున్న సర్పంచ్ నేర్లపల్లి స్వాతి మధుసూదన్ రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు మొదటి వార్డు కృష్ణారెడ్డి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందించారు. వారు ప్రగాఢ సానుభూతి తెలిపారు

గజ్వేల్ అన్ని రంగాల్లో అభివృద్ధి

నవ తెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నవాజ్ మేరా, 19 వార్డు కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు, బి ఆర్ ఎస్ పార్టీ మీడియా ఇన్చార్జి హైమద్‌లు అన్నారు. బుధవారం సీఎం మిని క్యాంప్ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వెళ్లి ప్రజలకు వివరిస్తామన్నారు. 2023 తిరిగి బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. గజ్వేల్ నియోజకవర్గంతో పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వారు పేర్కొన్నారు. నియోజకవర్గంలో 175 గ్రామాలు, మున్సిపల్‌లో 20 వార్డులు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలకు డిపాజిట్లు దక్కవని వారు పేర్కొన్నారు.

గురుకుల పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



నవ తెలంగాణ- హవేలి ఘనపూర్ : హవేలీ ఘనాపూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల కళాశాలను బుధవారం మెదక్ కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని వేరువేరుగా పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల నేపథ్యంలో ఓట్లను లెక్కించేందుకు వై పి ఆర్ కళాశాలలు పరిశీలించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదన పాలన అధికారి వెంకటేశ్వర్లు,ఆర్డీవో రాజేశ్వర్, తాసిల్దార్ లు నారాయణ, శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ నవీన్ కుమార్ ,సర్వే రమేష్, ఎస్ఐ ఆనంద్ గౌడ్ తదితరులు ఉన్నారు.

రెవెన్యూ డివిజన్ ప్రకటన చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలి

జేఏసీ నియోజకవర్గ నాయకుడు అందె అశోక్
29న జరిగే సడక్ బంద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటన చేసి బీఆర్ఎస్ నేతలు తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని జేఏసీ నియోజకవర్గం నాయకుడు అందె అశోక్ అన్నారు. చేర్యాల మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో జేఏసీ సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశంలో అశోక్ మాట్లాడుతూ చేర్యాలకు తీవ్ర అన్యాయం జరుగుతుంటే అధికార పార్టీ నాయకులు చూస్తూ ఊరుకుంటున్నారని విమర్శించారు. ప్రాంత ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా అనేక ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నారని ఎమ్మెల్యే స్థానికేతరుడు కాబట్టే ఈ అంశాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసి ఈ ప్రాంతానికి ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నేతలకు ఈ ప్రాంతం పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈనెల 29న జరిగే సడక్ బంద్‌కు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి చేర్యాల ప్రాంత ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో జేఏసీ గ్రామ కన్వీనర్ రంగు రాజమౌళి, మండల నాయకులు బండారి సిద్దయ్య, మలిపెద్ది రమేష్, రంగు మల్లేశం, రంగు శ్రీనివాస్, ముప్పారం తిరుపతి, కర్రె కిష్టయ్య, ముప్పారపు బాల సిద్ధులు, శెట్టె యాదయ్య, బండ బాలమల్లు, శెట్టే ఐలయ్య, బండారి బాలయ్య, రంగు రాజు, బందారం శ్రీనాథ్, బండ కిష్టయ్య, నిమ్మ ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరికలు



నవతెలంగాణ-రాయపోల్

కేంద్ర మంత్రివర్యులు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సమక్షంలో రాయపోల్ మండలంలోని పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు బీజేపీలో చేరారని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండలంలో పలువురు ప్రజాప్రతినిధులు అధికార బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ పార్టీలో చేరిన వారందరికీ స్వాగతం పలుకుతున్నామన్నారు. బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పడానికి కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకతతో పార్టీ మారుతున్నామని వారు తెలిపారు. బీజేపీలో చేరిన వారిలో రాయపోల్ మండల వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ రంగమ్మ, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు తూర్పు లక్ష్మణ్, ఉమ్మడి దౌల్తాబాద్ మాజీ వైస్ ఎంపీపీ నర్సింలు, కొత్తపల్లి గ్రామ ఉప సర్పంచ్ మల్లేశం, టెంకంపేట ఉప సర్పంచ్ మౌనిక బీరయ్య, కొత్తపల్లి గ్రామ వార్డు మెంబర్లు నవనీత ఆనంద్, పోచమ్మ బీఆర్ఎస్ కొత్తపల్లి మహిళ విభాగం అధ్యక్షురాలు సాయమ్మ, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నామసాని స్వామి, బిఆర్ఎస్ చిన్న మాసాన్ పల్లి సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మన్నె స్వామి, మన్నె కుమార్, నామసాని స్వామి, శివులు, అజయ్, పర్స దేవరాజ్, రాజారాం భాను, సాయి బిజెపి అధ్యక్షుడు ఆధ్వర్యంలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వెంకట్ గౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు స్వామి, ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి రామచంద్రం, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు నర్సింలు, సునీల్ నాయకులు రాజా గౌడ్, రవీందర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, రామస్వామి గౌడ్, నీల స్వామి, నరేష్ గౌడ్, కృష్ణ, బాలరాజు పాల్గొన్నారు.

కష్టపడితే విజయం మనదే



బిజెపి సిద్దిపేట జిల్లా ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ-సిద్దిపేట

కష్టపడితే రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడడంతోపాటు, సిద్దిపేటలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా ఇన్చార్జి ఓ.శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు పత్రి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఒక కుటుంబం చేతిలో బందీ అయ్యిందన్నారు. కేసీఆర్ కుటుంబ కబంద హస్తాల నుంచి తెలంగాణను విముక్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా కార్యకర్తలు, నాయకులు పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కోర్ కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో జరిగింది. కార్యక్రమంలో విద్యాసాగర్, బాలేష్ గౌడ్, వంగ రామచంద్ర రెడ్డి, రామచంద్ర రావు, వెంకటరమణ, ఉడుత మల్లేశం, ఉపేందర్ రావ్, బూరుగు సురేష్ గౌడ్, కోడూరి నరేష్, రోశయ్య, విభీషణ్ రెడ్డి, తోడుపునూరి వెంకటేశం,గోనె మార్కండేయులు,అంబడిపల్లి శ్రీనివాస్, శివకుమార్, వేణుగోపాల్, పెంబర్ల యాదగిరి, యాదనరావు, భోగి శ్రీనివాస్, కృష్ణ, వెంకట్ అరుణ రెడ్డి, సుగుణ, లక్ష్మి, లతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై ఉండాలి



నవతెలంగాణ-దుబ్బాక

దేశ స్వాతంత్రం కోసం అసువులు బాసిన స్వాతంత్ర సమరయోధులందరి ప్రాణ త్యాగాలను స్మరించుకుంటూ, దేశాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కంకణ బద్దులై ఉండాలని ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీనివాస్ కోరారు. దేశ గౌరవాన్ని ఇనుమడింపజేసేలా విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట జెడ్ పిహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం "మేరీ మిట్టి- మేరా దేశ్" అన్న కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్మించారు. విద్యార్థులచే ఐదు రకాల (పంచప్రాణ) ప్రతిజ్ఞలు చేయించారు. ఆ తరువాత పాఠశాలకు పదోన్నతిపై విచ్చేసిన నూతన ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీనివాస్‌ను ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించారు. 7,8 వార్డుల కౌన్సిలర్లు దివిటి కనకయ్య, దుబ్బాక బాలకృష్ణ గౌడ్, ఉపాధ్యాయ బృందం సిఆర్పిలు నవీన్,రాజు, పలువురు పాల్గొన్నారు.

దుబ్బాకలో యువత సత్తా చాటాలి

యువకులకు లర్నింగ్ లైసెన్సులు పంపిణీ చేసిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి.

నవతెలంగాణ-తొగుట



యువత తలుచుకుంటే ఏదైనా సాధ్యమని, వారి అండదండలతో వొచ్చే ఎన్నికల్లో దుబ్బాకలో బీఆర్ఎస్ ప్రభంజనం ఖాయమని మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తొగుటలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని 1070 మంది యువకులకు డ్రైవింగ్ లర్నింగ్ లైసెన్స్ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన యువకు లకు డ్రైవింగ్ పాఠాలు నేర్పారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుంటే రోడ్డు ప్రమాదాలకు గురైనప్పుడు జనరల్, హెల్త్ ఇన్సూరెన్స్ వర్తించడానికి ఇబ్బందులు అవుతాయని, ఈ సందర్భంగా పలు ఉదాహరణలు వివరించారు.హెల్మెట్ లేకుంటే ఎంతోమంది ప్రమా దాలలో ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రమాదాలకు గురవుతున్నారని వివరించారు.హెల్త్ ఇన్స్యూరెన్స్ కూడా తీసుకోవాలన్నారు.తెలంగాణ ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీఠ వేస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అయంలో నార్మల్ ప్రసవాలు పెరిగాయన్నారు.గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్, కేసీఆర్ కిట్ అందిస్తుందన్నారు. ఉప ఎన్నికల్లో యువతకు మాయమాటలు చెప్పి రఘునందన్ మోసం చేశారని అన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భోంపల్లి మనోహరరావు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, సొసైటీ చైర్మన్ కె. హరికృష్ణా రెడ్డి,వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు సిరినేని గోవర్ధన్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు బోధనం కనకయ్య, వైస్ చైర్మన్ లు కంది రాంరెడ్డి, కుర్మ యాదగిరి, కో అప్షన్ సభ్యులు ఎండీ కలీమోద్దీన్,సర్పంచ్ లు తోయేటి ఎల్లం, బొడ్డు నర్సింలు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కుంభాల శ్రీనివాస్, చిలువేరి రాంరెడ్డి, చిలువేరి మల్లారెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు మాదాసు అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ దుబ్బాక రూరల్

దుబ్బాక నియోజకవర్గంలో యువతీ యువకులకు ఇచ్చిన మాట ప్రకారం లైసెన్సులతో పాటు హెల్మెట్లను పంపిణీ చేస్తామని మెదక్ ఎంపీ ,దుబ్బాక అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం దుబ్బాక పట్టణంలోని తిరుమల ఫంక్షన్ హాల్లో దుబ్బాక మండలానికి చెందిన 1470 మంది యువతీ, యువకులకు తన సొంత ఖర్చుతో ఉచితంగా లర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్ లను దుబ్బాక మండల బీఆర్ఎస్ నాయకులు,ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరికీ లైసెన్స్ ఉండాలనే ఉద్దేశంతో తాము ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మనోహర్ రావు, రొట్టె రాజమౌళి,బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఏల్లారెడ్డి, మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాస్,మున్సిపాల్టీ అధ్యక్షుడు భూపాల్, ఆత్మ కమిటీ చైర్మెన్ నమిలి భాస్కర చారి,పీఎసిఎస్ చైర్మెన్ షేర్ల కైలాసం, బీఆర్ఎస్ నాయకులు కిషన్ రెడ్డి,భూం రెడ్డి, జీడిపల్లి రవీందర్, చింతల కృష్ణ, పెరుడి దయాకర్ రెడ్డి, మంద చంద్ర సాగర్, రాజయ్య, శంకర్, కుమార్, తదితరులు ఉన్నారు

అటవీ కళాశాల మేధో సంపత్తి హక్కుల అవగాహనపై సెమినార్



నవ తెలంగాణ-ములుగు

అటవీ కళాశాలలో మేధో సంపత్తి హక్కుల అవగాహన కార్యక్రమం అటవీ కళాశాల డీన్ ప్రియాంక వర్గీస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ తెలంగాణ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ స్పాన్సర్‌తో అటవీ కళాశాల ఆడిటోరియంలో సమగ్ర సెమినార్ నిర్వహించారు . ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ తెలంగాణ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ స్పాన్సర్‌తో ఆడిటోరియంలో సమగ్ర సెమినార్‌ని నిర్వహించడం ద్వారా మేధో సంపత్తి హక్కుల గురించి అవగాహన పెంపొందించడానికి ఒక ముఖ్యమైన అడుగు వేసింది. భారత ప్రభుత్వం సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, తెలంగాణ ప్రభుత్వం టిఎస్‌సిఓఎస్‌టి ,ఐపిఆర్ లో రక్షణ యొక్క ప్రాముఖ్యతపై విలువైన అంతర్దృష్టులను అందించడానికి తోడ్పడుతుందని అన్నారు . కార్యక్రమంలో సుభాయిజిత్ సాహా , డాక్టర్ రాధిక వంగాల , సెమినార్ సమన్వయకర్త ప్రొఫెసర్ ఎం. మమత. ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ డీన్,ప్రియాంక వర్గీస్ ఐఎఫ్ఎస్ మాట్లాడుతూ "అటవీ మరియు పర్యావరణ శాస్త్రాల నేపథ్యంలో మేధో సంపత్తి రక్షణ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి ఈ సెమినార్ ఒక గొప్ప వేదిక. పరిశోధన మరియు స్థిరమైన అభివృద్ధి ని ప్రోత్సహించడానికి వినూత్న సంస్కృతిని అభివృద్ధి చేయడం మరియు మేధో సంపత్తి హక్కులను కాపాడుకోవడం చాలా కీలకమని మేము విశ్వసిస్తున్నామన్నారు ." సెమినార్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎం. మమత, సుభాయిజిత్ సాహా, డాక్టర్ రాధిక వంగాల అద్భుతమైన సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

పురుగుల మందు తాగి యువకుడు మృతి



నవతెలంగాణ-మిరు దొడ్డి : అల్వాల గ్రామంలో విషాదం చోటుచేసుకుంది గ్రామానికి చెందిన బొమ్మ కరుణాకర్ అనే యువకుడు కుటుంబ కలహాలతో మంగళవారం పురుల మందు సేవించడం జరిగిందని ఎస్ఐ నరేష్ తెలిపారు. గమనించిన స్థానికులు వెంటనే కరుణాకర్‌ను సిద్దిపేట ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కరుణాకర్ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య వినోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. మృతుడికి ఐదు సంవత్సరాల లోపు ఇద్దరు చిన్నారులు ఉన్నారు.

గురుకుల పాఠశాల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఆటలు పోటీలు



నవ తెలంగాణ- గజ్వేల్

మెదక్ జిల్లా ఆద్వర్యంలో బాలికలపాఠశాలల ఆటలు పోటీలు గజ్వేల్ లోని మైనారిటీ బాలికలు పాఠశాల/కళాశాల ఆద్వర్యంలో మూడు రోజులు పాటు విజయవంతంగా కొనసాగాయి. మూడవ రోజు అతిథులుగా జుడిషియల్ పస్ట్ క్లాస్ జడ్జి ప్రియాంక, సిద్దిపేట ఏసిపి రమేష్ ,గజ్వేల్ ఎంఈఓ సునీత , మెదక్ ఆర్ ఎల్ సి నరసింహ , విజిలెన్స్ అధికారులు గౌస్, ప్రభువరణ్ , గజ్వేల్ తహసీల్దార్ బాలరాజు, డిప్యూటి తహసీల్దార్ భవాని గారు,హుస్నాబాద్ ప్రిన్సిపాల్ శ్రీ వాణి , మైనారిటీ బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆటల్లో విజేతలుగా నిలిచిన పాఠశాలలువిద్యార్థులకు బహుమతులు, సర్టిపికెట్లు అందించండం అతిథుల చేతుల మీదుగా అందించారు. జిల్లా స్థాయి 2వ జోష్ ఓవర్ ఆల్ ఛాంపియన్ షిప్ - ఆతీథ్య పాఠశాల గజ్వేల్ మైనారిటీ బాలికల పాఠశాల సాధించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఆతీథ్య పాఠశాల ప్రిన్సిపాల్ సుధారాణి, వార్డెన్, పి.ఇ.టి ,ఉపాద్యాయులు, అద్యాపక బృందం తరపున దన్యవాదాలు తెలిపారు.

బీఆర్ఎస్ దుబ్బాక మున్సిపల్ ఉపాధ్యక్షుడిగా బాలకిషన్



నవతెలంగాణ-దుబ్బాక

బీఆర్ఎస్ దుబ్బాక మున్సిపల్ ఉపాధ్యక్షుడిగా చెరుకు బాలకిషన్ నియమితులయ్యారు. నూతనంగా నియమింపబడ్డ చెరుకు బాలకిషన్ ను మెదక్ ఎంపీ,బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన మెదక్ ఎంపీ కి, సహకరించిన చెల్లాపూర్ 2 వ వార్డ్ కౌన్సిలర్ గోనెపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండవెల్లి ఎల్లారెడ్డి,4,14 వ వార్డుల కౌన్సిలర్లు ఇల్లందుల శ్రీనివాస్,ఆస యాదగిరి, చెల్లాపూర్ నాయకులు దుబ్బాక రాజయ్య,మద్దికొండ నర్సింలు, మద్దికుంట రాజు,పలువురు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో యువ రైతు ఆత్మహత్య



నవ తెలంగాణ-మిరు దొడ్డి

కుటుంబ కలహాలతో యువరైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మిరుదొడ్డి మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన ప్రకారం వివరా ఎలా ఉన్నాయి. మిరుదొడ్డి మండలం రుద్రారం గ్రామానికి చెందిన షేర్ కుమార్ అల్వాల గ్రామ శివారులో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తల్లి కనకవ్వ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ కలహాల వల్లే కుమార్ ఆత్మహత్యకు పాల్పడ్డట్లు ఎస్సై నరేష్ వెల్లడించారు. మృతుడికి భార్య పావని, మూడు సంవత్సరాలకు ఇద్దరు చిన్నారులు ఉన్నారు.

వైభోవపేతంగా గణనాథుల శోభయాత్ర

నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని అయా గ్రామాల్లోని మండపాల్లో నవరాత్రులు భక్తి శ్రద్ధలతో పూజలందుకున్న గణనాథుని ప్రతిమల నిమజ్జనోత్సవం బుధవారం అంగరంగంగా వైభోవపేతంగా జరిగింది.మండల కేంద్రంలోని అయా మండపాల నిర్వహాకులు డీజే,బ్యాండ్ మేళాలతో గణనాథుని ప్రతిమలను వీధుల గుండా శోభయాత్ర నిర్వహించగా ప్రజలు దర్శించుకున్నారు.అనంతరం ఊర చెరువు ఘాట్ వద్ద ప్రతిమలను నిమజ్జనోత్సవం చేశారు.

విద్యార్థులు చిన్నతనం నుండే దేశభక్తిని అలవర్చుకోవాలి

పిఎన్ఆర్ సేవా ట్రస్ట్ అధినేత పొల్కంపల్లి నరేందర్

నవ తెలంగాణ-కొండపాక

విద్యార్థులు చిన్నతనం నుండే దేశభక్తిని, క్రమశిక్షణను, అలవర్చుకోవాలని పిఎన్ఆర్ సేవా ట్రస్ట్ అధినేత పొల్కంపల్లి నరేందర్ అన్నారు. బుధవారం రోజున మన మట్టి మన దేశం కార్యక్రమంలో భాగంగా ఈరోజు కుకునూరుపల్లి ప్రాథమిక పాఠశాల లో విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందింప చేయడానికి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ "మనది భారతదేశం భారతీయులంతా మన సహోదరులు అనే భావనతో ప్రతి ఒక్కరూ మెలగాలన్నారు . ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని ఆ మహానుభావుల ఆశయాలను ఆచరణలో పెడుతూ దేశ సేవకై అంకితం అవ్వాలన్నారు. ప్రాథమిక పాఠశాల కుకునూరు పల్లిలో ఈరోజు స్వచ్ఛమైన మట్టిని కలశం పాత్రలోకి తీసుకొని విద్యార్థుల చేత పంచ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు పద్మ, రామచంద్రం ,శంకర్, శ్రీనివాస్ ,శ్రీ చరణ పాల్గొన్నారు.



ఎంపీటీసీల అలకతో ఆలస్యంగా ప్రారంభమైన సర్వసభ్య సమావేశం

నవ తెలంగాణ-దౌల్తాబాద్ :

మండల సర్వసభ్య సమావేశం ఎంపీటీసీల అలకతో ఆలస్యంగా ప్రారంభమైంది. నిర్ణయించిన సమయం ప్రకారం ఉదయం 11 గంటలకు జరగాల్సిన సమావేశం మధ్యాహ్నం ఒంటిగంట 30 నిమిషాల తర్వాత ప్రారంభమైంది. బీఆర్ఎస్ పార్టీలో ఎంపీటీసీలకు తగిన ప్రాధాన్యం లేదని, బీసీ బందు లబ్ధిదారులు ఎంపికలు తమకు సమాచారం లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని వివిధ కారణాల వల్ల సర్వసభ్య సమావేశానికి రావలసిన ఎంపీటీసీలు సమావేశానికి రాకుండా తమ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేయడంతో సర్వసభ్య సమావేశం 3 గంటల ఆలస్యంగా ప్రారంభమైంది. సమావేశం సమయానికి మండల ప్రజా పరిషత్ కార్యాలయం వచ్చిన ఎంపీపీ గంగాధరి సంధ్య, జడ్పిటిసి రణం జ్యోతి, ఏఎంసీ చైర్మన్ లక్ష్మి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ రహీముద్దీన్,అధికారులు ఎంపీటీసీల రాక కోసం నిరీక్షించారు. అసంతృప్తిగా ఉన్న ఎంపిటిసిలు ఎంతకీ సమావేశంలో రాకపోవడంతో ఇంటి వద్ద ఉన్న ఇద్దరు ఎంపీటీసీలను స్వయంగా వెళ్లి తీసుకొచ్చి ఇద్దరు ఎంపీటీసీలు, ఎంపీపీతో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయా శాఖల పనితీరు, పనుల ఎంపిపి గంగాధరి సంధ్య సమీక్షించారు. ఏఎంసి చైర్మన్ ఇప్ప లక్ష్మి, జడ్పిటిసి రణం జ్యోతి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ రహీముద్దీన్,శేరిపల్లి బందారం ఎంపీటీసీ జోడు నవీన్, గోడుగుపల్లి ఎంపీటీసీ దొంతి రెడ్డి లక్ష్మీ నరసవ్వ ,గోడుగుపల్లి సర్పంచ్ శివకుమార్, లింగరాజ్ పల్లి సర్పంచ్ కేత, తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ చరిత్రను పాఠ్యపుస్తకలలో చేర్చాలి

-ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రెడ్డమైన అరవింద్

నవతెలంగాణ-సిద్దిపేట రూరల్

భగత్ సింగ్ చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రెడ్డమైన అరవిందు అన్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింతమడక జిల్లా పరిషత్ హై స్కూల్ లో 116వ భగత్ సింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర భగత్ సింగ్ పోషించారని పేర్కొన్నారు. భగత్ సింగ్ చిన్నతనంలో జలియన్ వాలాబాగ్ వద్ద దేశ స్వతంత్రం జరిగిన పోరాటంలో ఎంతోమంది మరణించిన దృశ్యాన్ని కల్లారా చూసి చెల్లించి పోయి అప్పటినుండి నేను కూడా స్వాతంత్రం కోసం పోరాడాలి అనే విషయాన్ని గుర్తు చేశారు. అదే సందర్భంలో ఒకరోజు బ్రిటిష్ పార్లమెంటు జరుగుతుండగా వారిని భయపెట్టడం కోసం తన సలాచర్ల సాయంతో పొగ బాంబులతో బ్రిటిష్ వారిని గడగడలాడించాలన్నారు. బ్రిటిష్ వారు ఆ విషయం తెలుసుకుని భగత్ సింగ్ కు ఉరి శిక్ష విధించాలని సిద్ధపడతారు, ఆ సందర్భంలో భగత్ సింగ్ ఈరోజు నేను మరణిస్తే ఒక్కడినే మరణిస్తానేమో కానీ రాబోయే రోజుల్లో నాలాంటి భగత్ సింగ్ లు ఎంతోమంది ఉద్భవిస్తారు అని గుర్తు చేశారు.దేశం కోసం తన జీవితాన్ని సైతం త్యాగం చేసిన భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఇలాంటి భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బాలరాజు ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, అజిత్, భైరవరెడ్డి, శ్రీశైలం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 30న గురుపూజోత్సవం

నవ తెలంగాణ - సిద్దిపేట

సెప్టెంబర్ 30న గురుపూజోత్సవానికి తరలిరావాలని సిద్దిపేట జిల్లా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా) అధ్యక్షులు జగ్గు మల్లారెడ్డి అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం సెప్టెంబర్ 30న సిద్దిపేటలోని కొండ భూదేవి గార్డెన్లో ఉదయం 11 గంటలకు ఆత్మీయ సమ్మేళనం మరియు గురుపూజోత్సవ కార్యకమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆయుష్మాన్ భవపై అవగాహన

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం రామవరం గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వినోద్ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భవపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ హుస్నాబాద్ శాసన సభ్యులు వోడితల సతీష్ కుమార్ సహకారంతో మన రామవరం ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభించుకోవడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బానోత్ భాస్కర్ నాయక్, వైద్య సిబ్బంది నరదాసు, జ్యోతి, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్ అనిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే సాయం

నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 15 వ వార్డు చెందిన వడ్ల దేవవ్వ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు బాధిత కుటుంబానికి అండగా నిలిచారని బిజెపి దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడు కిష్టమ్మగారి సుభాష్ రెడ్డి తెలిపారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బుధవారం దేవవ్వ కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని అందజేశామన్నారు.బిజెపి నాయకులు సుంకోజి ప్రవీణ్, గాజుల భాస్కర్,పుట్ట వంశీ పలువురున్నారు.

బాపూజీ స్ఫూర్తిగా చట్టసభలలో బహుజనుల వాటా సాదిద్దాం

నవ తెలంగాణ- సిద్దిపేట

కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తిగా చట్టసభలలో బహుజనుల వాటా సాదిద్దామని ధర్మసమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ అధ్యక్షులు రవిబాబు మహారాజ్ అన్నారు. ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు మంత్రి సురేందర్ నేత, డిబి.రాజు, బిసి మరియు పద్మశాలి సంఘం నాయకులు రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

నవ తెలంగాణ-మిరు దొడ్డి

ఆశా కార్యకర్తలు నిరవధిక సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా వ్యవహరించడం సరైనది కాదని ఆశా కార్యకర్తల మండల అధ్యక్షురాలు బాలమణి, మాలతి అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో ఆశా కార్యకర్తలు చేస్తున్న సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఫిక్స్ వేతనం ఇవ్వాలని ఆశా కార్యకర్తలు సమ్మె చేస్తే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా సమ్మెను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన ఆశా కార్యకర్తలు కవిత , రజిత , సరస్వతి మమత నిర్మల తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమానికి ఊపిరి కొండా లక్ష్మణ్ బాపూజీ

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ నిరంకుశ నిజాం వ్యతిరేక విధానాలకు, రాష్ట్ర చేనేత సహకార రంగానికి కూడా కృషిచేశాడన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నకీర్తి మునిరాజ్, అక్కన్నపేట టౌన్ యూత్ అధ్యక్షుడు దేవునూరి రాజు, చౌటపల్లి గ్రామ యూత్ అధ్యక్షుడు ఆవుల వెంకటరాజు, కాంగ్రెస్ నాయకులు పీరేళ్ళ రాజు, లాలు నాయక్, గొట్టే సాయికుమార్, జంగపల్లి రాంబాబు, నక్క నరేష్, బండి శేఖర్, బండి రాకేష్, పాల్గొన్నారు.

మల్లన్న ఆలయ గణపతి నిమర్జనం

నవ తెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణపతిని బుధవారం ధర్మగుండంలో నిమజ్జనం చేశారు. ఆలయంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులు కొనసాగించిన అనంతరం గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆలూరి బాలాజీ, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఏఈఓ శ్రీనివాస్, పర్యవేక్షకులు నీలా చంద్రశేఖర్, అర్చక సంఘం అధ్యక్షులు పడిగన్న గారి ఆంజనేయులు, అర్చకులు ఒగ్గు పూజారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.